ఉల్బణమునకు
పెంటుజ్ మాల్
(రెడ్డో నా లేకుండా)
1. శీఘ్రతమ త్వరగా తగ్గించును
2. వాడిన తర్వాత గుండెలో మంట పోటువుండదు
3. క్రమంగా వాడినచో జబ్బు తిరిగిరాదు.
ఆంధ్రా డిస్ట్రిబ్యూటర్లు;
దాదా & కంపెనీ (హైద్రాబాద్)
పోస్టు బాక్స్ నెం: 180
హైద్రాబాద్-1. (ఆం. ప్ర.)

స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ.92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

జి.వి.రెడ్డి అండ్ కో రిజిస్టర్డ్
గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా
సుప్రసిద్ధ ఆయుర్వేద మహౌషధ బొబ్బిలి
సర్వ రోగములకు లబించును
కేటలాగు సులభ... ఉచితం
సర్వ మహా వ్యాధులకు ప్రత్యేక చికిత్స
"బ్రాంచి: శేర్యాల, వరంగల్ జిల్లా."

101393

సంపుటి: 14 సంచిక: 138 :: హైద్రాబాద్, ఆదివారము 28 - 5 - 1961 :: 8 పేజీలు 10 నయాపైసలు

దేశ రక్షణలో ఎంత ప్రయాసకైనా భారతీయుల సంసిద్ధత

చైనా, పాకిస్తాన్ల దురాక్రమణల్ని నిరసిస్తూ కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం

అంగోలా అల్జీరియా స్వాతంత్ర్యోద్యమాలపట్ల హర్షం

అన్నగుండనపల్లి గ్రామంలో 24 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య రామచంద్రారెడ్డి స్మారక పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం జరిపారు.

కెన్నడీ-క్రుశ్చేవ్ చర్చలు

వియన్నాలో జూన్ 3, 4 తేదీల్లో

వాషింగ్టన్, మే 27

అమెరికా అధ్యక్షుడు కెన్నడీ, రష్యా ప్రధాని క్రుశ్చేవ్ లు జూన్ 3, 4 తేదీల్లో వియన్నాలో రెండు సార్లు సమావేశాలు జరుపుకొనగలరని యిక్కడ ప్రకటించారు.

అఖిలభారత ముస్లిం సమ్మేళనం

కన్వీనర్లుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రముఖులు

హైద్రాబాద్, మే 27

ఢిల్లీలో జూన్ 10, 11 తేదీల్లో జరుగగల అఖిలభారత ముస్లిం సమ్మేళనం కన్వీనర్లలో అరడజను మంది పైగా ఆంధ్రప్రదేశ్ కుచెందిన ప్రముఖ ముస్లింలు ఉన్నారు. వారు:

డా: సయ్యద్ అబ్దుల్ లతీఫ్, మీర్ అక్బర్ అలీ ఖాన్ (ఎం.పి). మహ్మద్ యూసస్ సలీం, ఉస్మాన్ అలీ ఖాన్ (ఎం.పి).

అంగోలా అల్జీరియా స్వాతంత్ర్యోద్యమాలపట్ల హర్షం

వివిధ అంతర్జాతీయ సమస్యలపై తీర్మానంకూడా: పండిత పంత్‌కు శ్రద్ధాంజలి

దుర్గాపూర్, మే 27

కాంగ్రెసు కార్యవర్గం నేడిక్కడ సమావేశమై అంతర్జాతీయ వ్యవహారాలపైన, జాతీయ సమైక్యతపైన రెండు తీర్మానాలు ఆమోదించింది. పండిత గోవింద వల్లభపంత్ మృతిపట్ల సంతాపం వెల్లడిస్తూ మూడో తీర్మానం ఆమోదింపబడింది.

జాతీయైక్యతా తీర్మానంలో చైనా ప్రభుత్వం తన దురాక్రమణ ప్రవర్తనపట్ల ఇప్పటికీ పశ్చాత్తాపం చెందినందుకు తీవ్రంగా నిరసిస్తూ దేశరక్షణకై భారతీయులెంత ప్రయాసకైనా సిద్ధపడగలరని కాంగ్రెసు కార్యవర్గం పేర్కొన్నది.

అంతర్జాతీయ వ్యవహారాలపై తీర్మానంలో లావోస్, కాంగో, అంగోలా, అల్జీరియా, నిరాయుధీకరణ సమస్యలు ప్రస్తావింపబడ్డాయి.

జాతీయ సమైక్యతా తీర్మానంలో కాంగ్రెసు కార్యవర్గం పాకిస్తాన్‌లో రెచ్చిపోతున్న భారత వ్యతిరేక ప్రచారం పట్ల ఆందోళనకూడా వెల్లడించింది. భారత దేశంపై చర్యలు గైకొంటామని బెదిరిస్తున్న పాకిస్తాన్ ఇప్పటికే జమ్ము కాశ్మీరులో కొంతభాగాన్ని అక్రమంగా ఆక్రమించుకొని కూర్చున్నదనీ పాకిస్తాన్‌గాని మరే పొరుగు రాజ్యంగాని, ఇండియాపై యింకా దురాక్రమణకు పూనుకోదలిస్తే సహించేది ఉండదనీ దురాక్రమణ దాన్లను భారత భూభాగంనుండి వెడలగొట్టడానికి ప్రజలుకృతనిశ్చయులై ఉన్నారనీ యీ తీర్మానంలో కాంగ్రెసు కార్యవర్గం స్పష్టపరిచింది.

పార్లమెంటు త్వరలో సమావేశపరుపబడి కాంగో సమగ్రత స్వాతంత్ర్యం రక్షింపబడగలవనికూడా ఆశించబడింది. అంగోలాలో పోర్చుగల్ దమననీతిని నిరసిస్తూ అంగోలా స్వాతంత్ర్యోద్యమాన్ని ప్రశంసిస్తూ కార్యవర్గంయీ తీర్మానంలో గోవాలో పోర్చుగీసుపాలన అంతంకావాలని డిమాండుచేసింది. పంచశీలమంతటా నిరాయుధీకరణ సాధించడంలోగాని అణ్వస్త్రప్రయోగాల విరమణ విషయంలోగాని ఒప్పందాలు కుదరనందుకు విచారం వ్యక్తపరుపబడింది. వియన్నాలో జరిగే క్రుశ్చేవ్, కెన్నడి సమావేశాన్ని పేర్కొనకుండా ప్రపంచ తీవ్రతను సడలించేందుకు అగ్రరాయకులు శాంతిసాధన దృష్టితో పనిచేయగలరని కాంగ్రెసు కార్యవర్గం ఆశించింది.

పంత్‌కు శ్రద్ధాంజలి

కేంద్ర హోం మంత్రి పండిత గోవిందవల్లభపంత్ మృతికి సంతాపం వెల్లడిస్తూ ఆయన దేశసేవను ప్రస్తుతిస్తూ కాంగ్రెసు కార్యవర్గం మరో తీర్మానం ఆమోదించింది.

నేడు కాంగ్రెసు కార్యవర్గ సమావేశాలు ఉదయం, సాయంత్రమూ రెండు గంటలపాటు జరిగి మూడుతీర్మానాల ఆమోదంతో ముగిశాయి. ఈ తీర్మానాలు రేపు ఎ.ఐ.సి.సి.ముందుంచబడుతాయి.

దుర్గాపూర్‌లో చీకట్లు

కాంగ్రెసు కార్యవర్గసమావేశం జరుగుతుండగా విద్యుచ్ఛక్తి నష్టమై ఏర్పాట్లు దెబ్బతిని సమావేశస్థలిలో చీకట్లు ముసురుకున్నాయి. కార్యవర్గం తీర్మానాల్ని పత్రికలకు పంపుకోడానికి యిందువల్ల విలేఖరులు రెండు గంటలు వేచిఉండాల్సివచ్చింది. నిన్న రాత్రికూడా ఇలాగే దుర్గాపూర్‌లో కరెంటుఫెయిలయింది.

ప్రదర్శనలు, కొట్లాటలు

ఈసాయంత్రం ఇక్కడదుర్గాపూర్ ఉక్కు కర్మాగార పనివర్కర్లకు, పోలీసులకు మధ్య కొట్లాట జరిగి 6 గురు పోలీసులతో సహా 20 మంది గాయపడ్డారు.

ఎ.ఐ.సి.సి. సభాస్థలివైపునకు నల్లజండా ప్రదర్శకుల్ని పోనివ్వకుండా పోలీసులు బందుచేసిన రోడ్డుమీదుగా యీకార్మికుల్ని యిళ్ళకు తీసుకువెళ్ళుతున్న బస్సును పోలీసుని సందర్భంలో కొట్లాట జరిగింది. సభాస్థలికి పోయేదారిలో కట్టిన ప్రధాన స్వాగత ద్వారం తగులపెట్టబడింది. పిమ్మట పోలీసులు కార్మికులపై లాఠీఛార్జి చేశారు. ఆవార్తవిని మరికొందరు కార్మికులు కూడా చేరి రెండు ప్రయివేటు బస్సుల్ని ఒక జీపును తగులపెట్టారు. ఒక పోలీసుకు కత్తిపోట్లు కూడా తగిలాయి. ఈసందర్భంగా పలువురు అరెస్టుచేయబడ్డారు. రాత్రి 10 గంటలవరకు యీప్రాంతమంతటా పోలీసు గస్తీ ఏర్పాటైంది.

దీనికి తోడు సిల్చార్ కాల్పులకు నిరసనగా 8 వేల మంది యిక్కడ నల్లజండాలు ప్రదర్శించారు. వీరిని సభాస్థలికి మైలుదూరాన పోలీసులు ఆపివేశారు. రెండు జట్లుగా యీప్రదర్శకులు వచ్చారు. మొదటిజట్టు పి.

ఎ. ఐ. సి. సి. కి అస్సాం నాయకులురాకపోవచ్చునట

అస్సాం అభివృద్ధి వ్యవహారాల మంత్రి శ్రీ త్రిపాఠీ వివరణ

కలకత్తా, మే 27

దుర్గాపూర్ ఎ. ఐ. సి. సి. సమావేశానికి అస్సాం కాంగ్రెసు పార్టి నాయకులు పలువురు రాజాలక పోవచ్చునని అస్సాం అభివృద్ధి వ్యవహారాల మంత్రి శ్రీ కె. పి. త్రిపాఠీ నేడు డండం విమానాశ్రయములో తెలిపారు ఇదిబాయికాట్ మాత్రం కాదని ఆయన పేర్కొన్నారు.

శ్రీ త్రిపాఠీ దుర్గాపూర్‌కు వెళ్తూ ఇక్కడ ఆగినప్పుడు విలేఖరులాయనను కలువగా బ్రహ్మపుత్ర లోయ ప్రాంతంలో పరిస్థితి దిగవాసిల్లినందువల్ల తమఅస్సాంనాయకులు రాష్ట్రాన్ని విడిచి రావడం అంతమంచిది కాదని భావిస్తున్నారని అన్నారు. పరిస్థితిని గురించి ఇతర వివరాలు ఆయన చర్చించ నిరాకరించారు.

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా తనను షిల్లాంగ్‌లో కలువ వలసిందిగా పంపిన ఆహ్వానాన్ని కాచార్ జిల్లా నాయకులు స్వీకరించి యీ సమావేశానికి వస్తే మంచిదని శ్రీ త్రిపాఠీ ప్రస్తావించారు.

అస్సాం వ్యవసాయమంత్రి మొయినుల్ హక్ చౌధరి కూడా అదే విమానములో గౌహతినుండి వచ్చారు. కాచార్ జిల్లా నాయకులు తనను రాజీనామా నివాల్సిందిగా కోరుతూ గత రాత్రి తంతి పంపారనీ ఎ.ఐ.సి.సి. సమావేశానంతరం ఆ విషయం ఆలోచిస్తానని తెలిపానని అన్నారు. మరో ప్రశ్నకు జవాబిస్తూ చౌధరీ కాచార్ ఆందోళనపై యింతవరకూ తనకొక అభిప్రాయమంటూ లేదని జాతీయ నాయకులు ఆ సమస్యను పరిశీలించగలరనీ అన్నారు.

అస్సాం భాషాసమస్య

కాచార్ జిల్లా కాంగ్రెస్ ఎం. పి లు, ఎం. ఎల్. ఏల సమావేశం

షిల్లాంగ్, మే 27

కాచార్ జిల్లాలోని బెంగాలీ భాష మాట్లాడే అసెంబ్లీమరియుపార్లమెంట్ కాంగ్రెస్ సభ్యులతో భాషా సమస్యపై షిల్లాంగ్‌లో చర్చించడానికి అస్సాం ముఖ్యమంత్రి బిమల్ ప్రసాద్ చాలిహా ఆహ్వానించారు.

అస్సాం పి. సి. సి అధ్యక్షులు సిద్ధినాథ్ శర్మ ఈ విషయాన్ని పత్రికా ప్రతినిధులకు తెలిపారు. ఈసమావేశం త్వరలో జరుగగలదు.

కాచార్ జిల్లాలో 29వ హర్తాళ్

సిల్చార్, మే 27

కాచార్ జిల్లా సంగ్రామ పరిషత్తు ఈనెల 19వ పోలీసు కాల్పుల్లో మరణించిన పదకొండుగురి చితాభస్మాన్ని నిమజ్జనచేసి శ్రాద్ధకర్మలు జరిపే సందర్భంగా 29వ తేదీన జిల్లా అంతటా శాంతియుత హర్తాళాన్ని జరుపుటకు పిలుపునిచ్చినది.

ఎస్.పి: జనసంఘాల ఆధ్వర్యాన రెండో జట్టు (3500 మంది) కమ్యూనిస్టులు, ఫార్వర్డు బ్లాక్, మార్క్సిస్టులు, ఆర్.ఎస్.పి.ల ఆధ్వర్యాన నడిపింపబడ్డాయి.

అస్సాం సంఘటనలకు శ్రీజయప్రకాశ్ విచారం

తాను రాజకీయాల రూపురేఖల్ని మార్చదలుస్తున్నానని వివరణ

రాంచి, మే 27

తాను రాజకీయాలనుండి విరమించలేదనీ పైగా విస్తృత రాజకీయ రంగంలో చిక్కుకున్నాననీ సర్వోదయ వాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నేడు పేర్కొన్నారు. రాజకీయాల ధోరణిని మార్చాలనేఉద్దేశంతో ఆ పాదయాత్రకం తాను రాజకీయాల్లో విముగ్నుమయ్యానని శ్రీ జయప్రకాశ్ పేర్కొన్నారు. కాని అధికార రాజకీయాలకు మాత్రం తాను దూరంగా ఉన్నానన్నారు. పై భాగం బయటపడుతూ ఇలహీనంగా ఉంటున్న నేటి విధానాన్ని మార్చి నిజంగా ప్రజలే అధికారులుగా ఉండగల విధానాన్ని తేవాలని తాను ప్రయత్నిస్తున్నట్లు శ్రీ జయప్రకాశ్ పేర్కొన్నారు.

అస్సాంలో గత సంవత్సరం జులైనుండి సాగుతున్న సంఘటనల వల్ల విచారాన్ని వ్యక్తపరుస్తూ శ్రీ జయప్రకాశ్ అస్సాంనుండి 60 వేల మంది బెంగాలీలు పశ్చిమ బెంగాల్‌కు కాందిశీకులుగా రావలసి వచ్చిందన్నారు. ఇలాగే ప్రవర్తిస్తే భారత జాతీయతే నశించగలదని ఆయన హెచ్చరించారు. హింసను వర్జించి శాంతియుత విధానాన్నే అనుసరిస్తానని, ప్రతివారూ ప్రతిజ్ఞ గైకొనాలనీ ప్రతి ఇంటా "శాంతిపాత్ర" ఏర్పరచుకొని శాంతి సేవకోసం రోజూ ఒక నయాపైసా అందులో వేయాల్సిందనీ కూడా శ్రీ జయప్రకాశ్ సూచించారు.

శ్రీ సంజీవరెడ్డికి శ్రీఅల్లూరి అభినందనలు

హత్యా ప్రమాదంనుండి బయల్పడినందుకు హర్షం

హైద్రాబాద్, మే 27

కాంగ్రెస్ అధ్యక్షునిపై నిన్న జరిగిన హత్యా ప్రయత్నాన్ని నిరసిస్తూ శ్రీ సంజీవరెడ్డి ఆ ప్రమాదం నుండి తప్పించుకో గలిగినందుకు అభినందన లందజేస్తూ రాష్ట్ర పి. డబ్ల్యు. డి. మంత్రి మాజీ కాంగ్రెసు కార్యదర్శి అగు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు వెడొక తంతి పంపారు. దేశసేవ నిమిత్తం భగవానుడాయనకు దీర్ఘాయువు నివ్వాలని ఆయన ఆశించారు.

నేడే పర్యటనముండి తిరిగివచ్చిన శ్రీ సత్యనారాయణరాజు శ్రీ సంజీవరెడ్డిపై జరిగిన హత్యా ప్రయత్నం వార్తవిని విభ్రాంతుడయ్యానన్నారు.

రాష్ట్ర శాసన సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు తాను హత్యా ప్రయత్న వర్తమానం తెలియగానే ఆశ్చర్య పడ్డానన్నారు. ఈ ప్రమాదం నుండి శ్రీ సంజీవరెడ్డిని తప్పించినందు కాయన భగవంతుని ప్రార్థించారు.

శ్రీ సంజీవరెడ్డికి తన అభినందనలు తెలుపుతూ నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి. రాంచెన్ కూడా తంతి పంపారు. దుర్గాపూర్‌తో హత్యాప్రమాదం నుండి శ్రీ సంజీవరెడ్డి బయటపడినందుకు హర్షిస్తూ మౌలానా ఆజాద్ కూడా తన్నితో భారతదేశ తీర్మానం చేశారు.

యల్.యల్.బి, బి.ఏ, బి.ఎస్సి, బి.కాం ఫలితాలు

హైద్రాబాద్, మే 27

1961 మార్చి- ఏప్రిల్ నెలల్లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన యల్.యల్.బి. (మొదటి సంవత్సరం, రెండో సంవత్సరం) బి.బి.యస్., ఎ.హెచ్.(వక్రవైద్యశాస్త్రం, పశుగణాభివృద్ధి శాస్త్రంలో డిగ్రీ) పరీక్ష ఫలితాలు మే 29 సోమవారం పత్రికలలో వెలువడతాయి. బి.ఏ., బి.యస్.సి., బి.కాం (పాతకోర్సు) పరీక్షా ఫలితాలు మే 30 మంగళవారం పత్రికలలో వెలువడతాయి.

లారీ కారు ఢీకొని ఒకనిమృతి

అహ్మదాబాదు, మే 27

ఖాండ్లా మరియు గాంధి ధామ్ మధ్యగల వాకీ బ్రిడ్జివద్ద కంకరరాళ్ళ తీసుకొనివెళ్ళుతున్న మోటార్ లారీ మరి ఒకకారుఢీకొనడంవల్ల ఒకరుమరణించారు. ముగ్గురుస్త్రీలకు గాయాలు గిలాయి. వీరంతా కార్మికులు.

నిర్ణయమైన కొన్ని ప్రాజెక్టులు పునః పరిశీలనకు రావచ్చునట

శ్రీ గుల్హాతీ వివరణ

బొంబాయి, మే 27

గుల్హాతీ కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి అందజేసే నివేదికలో సిఫార్సులంటూ యేమీ ఉండవనీ తమ నివేదిక నదీజలాల వివాదంపై కేంద్రమూ ఆయా రాష్ట్రాలమధ్య సమాలోచనలకు ప్రాతిపదికగా ఉంటుందనీ నేడు కమిషన్ అధ్యక్షుడు శ్రీ ఎన్.డి. గుల్హాతీ అన్నారు.

తమ నివేదికను కేంద్రానికి నవంబరు ఆఖరుకు అందజేయగలమని శ్రీ గుల్హాతీ పునః ప్రకటించారు. తమపని కేవలం కృష్ణా గోదావరీ నదుల్లోని జలసంపత్తిని మదింపువేసి తెలుపడమేనని ఆయన తిరిగి స్పష్టం చేశారు.

ఒకప్రశ్నకు జవాబిస్తూ శ్రీ గుల్హాతీ తమనివేదికాంశాల దృష్ట్యా మునుపు 1951 ఒప్పందానికి పూర్వం రాష్ట్రాలు, కేంద్రము, ప్లానింగ్ కమిషన్ లు పరిశీలించి నిర్ణయించిన కొన్నిప్రాజెక్టులపునఃపరిశీలింపబడవలసిన అవసరం ఉండవచ్చునని తెలిపారు.

1951 ఒప్పందపు పరిశీలన తమ కమిషన్ విధారణాంశాల్లో లేదని శ్రీ గుల్హాతీ అన్నారు.

ఇంతవరకు హైద్రాబాద్, మహారాష్ట్రాల్లో పర్యటించిన యీకమిషన్ తిరిగి జులైలో రెండు ప్రాంతాలకూ రాగలదు. జూన్ లో యీ కమిషన్ మైసూర్, ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లకు వెళ్తుంది.

కొత్త ప్రాజెక్టులపై పనినిగురించిన ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ గుల్హాతీ కొత్తప్రాజెక్టుల విషయం తేల్చాల్సింది రాష్ట్రాలు, కేంద్రమూనని ప్రాజెక్టులపై పనినిగాని నిరోధించడేసే అధికారం కమిషన్‌కు లేదని అన్నారు.

బుధవారంనాడు బొంబాయికి వచ్చిన కమిషన్ సభ్యులు నేడు ఢిల్లీ వెళ్ళారు.

ఇండియా- చైనా సరిహద్దు రక్షణ

అల్లాబాద్, మే 27

చైనానుండి ప్రమాదం ఉన్నందున మన ఉత్తర సరిహద్దులో సైనికబందోబస్తును బలపరచవలసిన ఆవశ్యకత గలదని యు. పి. సోషలిస్టుపార్టీ చైర్మన్ అర్జున్‌సింగ్ బహదుర్యా ఎం. పి. అభిప్రాయపడ్డారు. ఈమధ్యనే వీరు ఇండియా-చైనాసరిహద్దు ప్రాంతాన్ని పర్యటించారు.

ఏకీకృత హయ్యర్ సెకండరీ విద్యాపథకం

వ్యాప్తముగా అమలయ్యే సూచన

హైద్రాబాదు, మే 27

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశపెట్ట ఉద్దేశించిన ఏకీకృత హయ్యర్ సెకండరీ విద్యాపథకం 1962-63 విద్యా సంవత్సరం నుంచి తొమ్మిదవతరగతినుంచిఅమలు పర్చబడుతుందని తెలుస్తున్నది.

ఈ కొత్తపథకం దృష్ట్యా విద్యార్థులు తమ అభిమాన పాఠ్య విషయాలను ఎంపిక చేసుకొనే అవకాశం వుండదు వారు అన్ని పాఠ్యవిషయాలను నిర్బంధంగా పఠించవలసి వుంటుంది. హైస్కూలుకుచెందిన 9, 10, 11 తరగతులకు చెందిన మూడేండ్ల పాఠ్యక్రమం (సిలబస్‌లు) ఒకే మాదిరిగా ఉంటాయి. 4వ సంవత్సరంలో హయ్యర్ సెకండరీ విద్యకు చెందిన 12వ తరగతి వుంటుంది.

తెలంగాణా ప్రాంతంలో మల్టీపర్పస్ స్కూళ్ళు వున్నవి. ఆంధ్ర ప్రాంతంలో డైవర్సిఫైడు కోర్సులు స్కూళ్ళలో నిర్వహించ బడుచున్నవి.

రాష్ట్రంలోని ఉన్నత పాఠశాలల స్థాయిని పెంచి వాటిని హయ్యర్ సెకండరీ విద్యాసంస్థలుగా రూపొందించిన కొద్దీ పి. యు. సి. తరగతులు రద్దుకావటము జరుగుతుంది.

సిల్చార్ కాల్పుల విచారణ

హైకోర్టు న్యాయమూర్తి నియామకం

షిల్లాంగ్, మే 27

పదకొండు మంది మరణానికి కారణమైన సిల్చార్ కాల్పులపై అస్సాంహైకోర్టు ప్రధాన న్యాయమూర్తికానున్న ప్రస్తుత న్యాయమూర్తి శ్రీ మెహరోత్రా విచారణ జరుపుతారని అస్సాం ప్రభుత్వం ప్రకటించింది.

ప్రస్తుతం అస్సాంహైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న శ్రీ గోపాల్ జీ మెహరోత్రా జూన్ 30నుండి అస్సాం ప్రధాన న్యాయమూర్తిగా నియమింపబడుతున్నారు. సిల్చార్ కాల్పులపై విచారణను జస్టిస్ మెహరోత్రాయే నిర్వహిస్తారు.

గత జులైలో ఉత్తర కామరూప జిల్లాలో జరిగిన గోరేశ్వర్ భాషాందోళన సంఘటనలపై కూడా జస్టిస్ మెహరోత్రా విచారణ జరిపి ఉన్నారు.

1951 ఒప్పందం:

తాజ్ పవర్ లూమ్స్

* బలిష్టమైన అత్యధునాతన పద్ధతులలో తయారు చేయబడినవి.
* పెద్ద పెద్ద టెక్స్‌టైల్ మిల్లులలో ఉపయోగించు మగ్గములకంటె శ్రేష్ఠమైనవి.
* చేనేత పనివారలకే మెప్పుపొందు చున్నవి
* సరసమైన ధరలు:

వివరములకు:-

తాజ్ టెక్స్‌టైల్స్

ఇంజనీర్స్ అండ్ ఫౌండర్స్

ఆఫీసు:- 5, పార్కర్ ఛాంబర్స్, ఖాటియవీధి, బొంబాయి-8.
వర్క్‌షాప్:- శుక్లాజీ వీధి, జైరాజ్ భాయ్ లేన్, బొంబాయి-8.
(Saba)

ఢిల్లీలో శ్రీ వేంకటేశ్వర కళాశాల

జులై 15 నుండి ప్రారంభించడానికి తిరుపతిదేవస్థానం నిర్ణయం

తిరుపతి, మే 27

ఢిల్లీలో శ్రీవేంకటేశ్వర కళాశాలను జులై 15 నుండి ప్రారంభించడానికి తిరుమలై-తిరుపతి దేవస్థానంవారు నిర్ణయించారు.

ఈకాలేజి నిమిత్తము ఒక పలహా సంమాన్ని ఏర్పాటు చేయడానికి దేవస్థానం బోర్డు అధ్యక్షుడు శ్రీ పి ఎస్. అప్పారావుకు అధికారం ఇవ్వబడింది.

దేవస్థానం ట్రస్టీలబోర్డు సమావేశము గత గురువారంనాడు జరిగినప్పుడు తిరుపతికొండలమీదికి మరో ఘాట్ రోడ్ నిర్మాణానికి పూనుకోవాలని కూడా నిర్ణయించబడింది. దీనికి 15 లక్షలు ఖర్చవుతుంది. వచ్చేనెలలో ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఈరెండో ఘాట్ రోడ్ నిర్మాణానికి ప్రారంభోత్సవం జరుపగలరు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ గ్రంథాల ఆవిష్కరణోత్సవాలకై జూన్ 7, 8 తేదీల్లో ముఖ్యమంత్రిగారు తిరుపతికి రానున్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ భవనంలో అకాడమీ అధ్యక్షుడు డా: గోపాల రెడ్డి అధ్యక్షతన జూన్ 7వ తేదీన శ్రీ అబ్బూరి రామకృష్ణారావు సంపాదకత్వాన వెల్వడిన "నన్నయ వచన పరిశోధన గ్రంథం" గ్రంథానికి, 8వ తేదీన శ్రీ నార్ల వేంకటేశ్వరరావు సంపాదకత్వాన వెల్వడిన "పదబంధ పారిజాతం" రెండో సంపుటానికి ముఖ్యమంత్రి ఆవిష్కరణోత్సవం జరుపుతారు. సమావేశాల్లో శ్రోతలు దువ్వూరి వేంకటరమణశాస్త్రి, భూతి లక్ష్మీనారాయణ, తాపీధర్మారావు గిడుగు సీతాపతి ప్రసంగిస్తారు.

తెలుగు పుస్తకానికి బహుమతి

హైద్రాబాదు, మే 27

"నాయకుడు" అనేవిషయంపై తెలుగులో ఉత్తమ గ్రంథానికి ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ బహూకరించే రూ. 500 లను ప్రభుత్వం మంజూరు చేసింది.

దుర్గాపూర్‌కు ప్రధానినెహ్రూ రాక

దుర్గాపూర్, మే 27

రేపటినుండి ఇక్కడ ప్రారంభము కాగల రెండు రోజుల ఎ. ఐ. సి. సి. సమావేశానికై ప్రధానినెహ్రూ నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు.

ప్రధాని నెహ్రూతో పాటు కేంద్ర హోం మంత్రి లాల్ బహద్దుర్ శాస్త్రి వచ్చారు. వీరికి పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ. ఎస్. పాంజా, పశ్చిమ బెంగాల్ ఆహారమంత్రి పి. సి. సేన్ ఇతర కాంగ్రెస్ నాయకులు వీరికి స్వాగతము ఇచ్చారు ప్రధాని నెహ్రూను పుష్పమాలా లంకృతం చేశారు. కాంగ్రెస్ సేవాదళ్ గౌరవవందనాన్ని స్వీకరించింది.

లాసానుండి పెకింగ్‌కు పంచన్ లామా చేరవేత

అతనుచేసిన చైనా వ్యతిరేక ప్రసంగంపై సంజాయిషీ ఇవ్వడానికి

గాంగ్‌టక్, మే 27.

టిబెట్‌కు కమ్యూనిస్టులచేనాయకుడిగా చేయబడిన పంచన్ లామా లాసానుండి పెకింగ్‌కు తీసుకొనిపోబడినాడని ఒకవార్త ప్రకటన. తమ్యత్ర ఉతనుచేసిన కమ్యూనిస్టు వ్యతిరేక ప్రసంగానికి విచారణచేయుటకు పెకింగ్‌కు వెళ్ళబడినటుల మరొక వార్త తెలుపుతున్నది. పంచన్ లామా పట్ల చైనా కమ్యూనిస్టు ప్రభుత్వం కఠినమైన విధానాన్ని అవలంబించనున్నదని కోరాడు. టిబెట్‌లో శాంతిపరిస్థితులు వ్యాప్తిచేయబడనివరకు లామా పోషణ పంచకరణల వ్యతిరేకతగలదని తెలిపాడు. ఈతని ప్రసంగం చైనా కమ్యూనిస్టు ప్రభుత్వానికి కోపంవచ్చినదిగాఅయ్యి అతన్ని సంజాయిషీ అడుగడానికి పెకింగ్‌కు పిలువబడినాడని తెలుస్తున్నది.

టిబెట్‌లో నర్పడిన జాతి పరిస్థితుల కారణం టిబెట్ ప్రజలు చైనా అధికారులతో సహకరించకపోవడమే అని చైనీస్ ప్రభుత్వం ఆరోపిస్తున్నది.

మాస్కోలో జి.డి. బిర్లా

మాస్కో, మే 27

ప్రముఖ భారతీయ పారిశ్రామికవేత్త శ్రీ జి. డి. బిర్లా సోవియట్ భారతదేశాల మధ్య పరస్పరం లాభకరమైన వ్యాపారం, సాంస్కృతిక సంబంధాలు పెంపొందాలనిఆశ్చర్యపడ్డారు సోవియట్ పారిశ్రామికులు ఆహ్వానమునై సోవియట్ దేశానికి వచ్చిన శ్రీ బిర్లా, సోవియట్ మంత్రిమండలి అధ్యక్షుడు అనస్తాస్ మికోయాన్‌తో సాంస్కృతిక సంబంధాల ప్రభుత్వ సంబంధాలు ప్రభుత్వ సంబంధాలు శాస్త్రీయాన్ని చర్చించారు. ఈ సంఘము ఉపాధ్యక్షుడు ఎస్. రోమనోవ్‌స్కీ శ్రీ బిర్లాకుస్వాగతమిచ్చారు

సోవియట్ భారతదేశాల స్నేహ సంబంధాల అభివృద్ధినిగూర్చి చర్చలు జరిగాయి. సాంస్కృతిక ఆదానప్రదానాలగూర్చి మాట్లాడుతూ శ్రీ బిర్లా, నాటక బృందాలు, ముఖ్యంగా నృత్య నాటక బృందాల రాకపోకలుఎక్కువ కావాలని మాటాడారు. విలానీలోని విద్యాకేంద్రానికి సోవియట్ వ్యవసాయ ప్రతినిధులను ఆహ్వానించాలని తానుకుంటున్నట్లు ఆయనన్నారు. సోవియట్ భారతీయ జర్నలిస్టుల రాకపోకలుకూడా చాలా అవసరమని ఆయనన్నారు.

"మన ఉభయదేశాల మధ్య పరస్పరము లాభకరమైన వ్యాపారం పెంపొందాలని మాహాంక్ష. సోవియట్-భారత స్నేహ, సహకారాభివృద్ధికి ఇదొక ముఖ్యమైన మార్గం" అన్నారు శ్రీ బిర్లా.

అల్జీరియా విభజన ఫ్రాన్సుధ్యేయం కాదని స్పష్టీకరణ

ఇనియన్, మే 28

అల్జీరియా వ్యవహారాల ఫ్రెంచి మంత్రి ఎం. లూయిజోక్స్ ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఫ్రాన్సు అల్జీరియా విభజనను కోరడం లేదన్నారు.

ఈసమస్య పరిష్కార మార్గాలలో విభజన ఆ నేది ఒకటయినా అది మాఆదర్శం కాజాలదన్నారు. గత ఆరు సంవత్సరాలుగా అల్జీరియాలో అంతర్యుద్ధం కొనసాగుతున్న విషయం పత్రిక పాఠకులు ఎరుగుదురు.

అంగోలాపై భద్రతామండలిచర్చ

న్యూయార్క్, మే 27

ఐక్యరాజ్య సమితిలోని ఆఫ్రికా ఆసియా రాజ్యాల గ్రూపు పోర్చుగీస్ అంగోలా పరిస్థితిని చర్చించుటకు భద్రతామండలి సమావేశాన్ని ఏర్పాటు చేయవలసినదిగా కోరనిర్ణయించుకున్నది.

ప్లవ సం॥ అధిక జ్యేష్ఠ శు॥ త్రయోదశి
వ. 1-51 స్వాతి వ. 2-50
రా. వ. 8-14 మొ: 9-46 వరకు
(శాలివాహన శకము: 7-3-1883)
28-5-1961 ఆదివారము

ప్లవ సం॥ అధిక జ్యేష్ఠ శు॥ చతుర్దశి
వ. 12-15 విశాఖ వ. 1-57
సా.వ. 5-49 మొ: 7-18 వరకు
(శాలివాహన శకము: 1-3-1883)
29-5-1961 సోమవారము

"సత్యమ తపము నుయజ్ఞము సత్యమ వేదంబు దాంతి శాంతులు నగుటన్ సత్యము దొఱంగుట నిర్మల నిత్యానుష్ఠానములును నిష్ఫలములగున్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

28 మే 1961
ఆది వారము

దుర్గాపూర్ సమావేశాలు

ఈసారి అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశాలు దుర్గాపూర్ లో జరుగుచున్నవి. దుర్గాపూరు పశ్చిమ బెంగాలులోని పారిశ్రామిక కేంద్రము. భారతదేశములో మొదటిరెండు పంచవర్ష ప్రణాళికల కాలమున నెలకొల్పబడిన ఉక్కు ఉత్పత్తి కర్మాగారాలయం దొకటి దుర్గాపూరులో నున్నది. ఈ విధముగా దుర్గాపూరు యావద్భారత ప్రఖ్యాతి మరియు ప్రాధాన్యము గాంచినపట్టణము. ఈ ప్రదేశములో జరుగుచున్న అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశాలు జాతీయస్థాయిలో మిక్కిలి ముఖ్యమైనవి.

కనుజూపుమేరలో సాధారణ యెన్నికలు కనుపించుచున్నవి. సాధారణ యెన్నికల కొరకు కాంగ్రెస్ ప్రధాన నిలబెట్టదలచిన అభ్యర్థుల నిర్ణయ కార్యక్రమము ప్రారంభమైనది. రెండు దశలలో అమలు చేయదలచిన యీకార్యక్రమములో మొదటిదశ ప్రారంభమైనది. ఈమొదటిదశలో 1957 సంవత్సరములో కాంగ్రెస్ ఓడిపోయిన స్థానాలకు అభ్యర్థులను నిర్ణయించుట జరుగగలదు. ఈ నిర్ణయము జూన్ వెల అఖరు వరకు పూర్తి కాగలదు. ఈ తరుణములో జరుగుచున్న అఖిలభారత కాంగ్రెసు సభలలో సాధారణ యెన్నికల సమస్య ప్రాధాన్యము వహించగలదు. కాంగ్రెస్ యెన్నికల ప్రణాళికనుగూడ రూపొందించ వలసియున్నది. ఈ ప్రణాళికను రూపొందించునప్పుడు గత పర్యాయము ప్రణాళికను దృష్టిలో నుంచుకొని, గడచిన అయిదేండ్లలో జరిగిన అభివృద్ధిని గుర్తించి, అందులోని సాధక బాధకాలను, లోటు పాటులను గమనించి, నిర్ణయాలు తీసికొనవలసియుండును.

గత పర్యాయము అనగా 1957 సంవత్సరములో జరిగిన సాధారణ యెన్నికలకు పూర్వమే దేశములో రాష్ట్రాల పునర్విభజన జరిగి, సాధ్యమైనంత వరకు ఏకభాషా రాష్ట్రాల యేర్పాటు జరిగియుండెను. అప్పుడుద్విభాషా రాష్ట్రముగా యేర్పాటుచేసిన బొంబాయిని కూడ తరువాత విభజించి, మహారాష్ట్ర సౌరాష్ట్రములను యేర్పాటు చేయుట జరిగినది. ఈ యేర్పాటువలన భాషా సమస్యలు పూర్తిగా పరిష్కారమైనవనియు, దేశాభివృద్ధికొరకు ప్రణాళికా బద్ధమైన కృషిని జరుపుటకు యెటువంటి ప్రతిబంధకాలు లేవనియు భావించబడినది. కాని కొంతకాలము నుండి అస్సాంలో జరుగుచున్న సంఘటనలు తీవ్రమైన ఆందోళనను కలిగించుచున్నవి. భాషాప్రాతిపదికమీద దౌర్జన్యయుతమైన ఉద్యమాల నిర్వహణ, విద్వేష ప్రచారము, దోపిడీలు, హత్యలు మొదలైనవి అత్యంత సంతాపకరమైన సంఘటనలు. భారతదేశ సమైక్యతకు, ప్రజాస్వామిక వ్యవస్థకు యిటువంటి సంఘటనలు గొడ్డలిపెట్టుకాగల ప్రమాదము గోచరించుచున్నది. ఈ ప్రమాదమును నివారించుటకు సకాలములో తగుచర్యలు దీసికొనవలసి యుండును. దుర్గాపూరు సభలలో యిది ముఖ్యాతి ముఖ్యమైన సమస్య కాగలదని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఈ సమస్యా పరిష్కారంపట్ల కాంగ్రెస్ నాయకత్వము ప్రత్యేక శ్రద్ధను తీసికొనవలసి యుండును.

భాషోన్మాదముతోపాటు మత ఉన్మాదము దేశములో విజృంభించుచున్న నిదర్శనాలు కనుపించుచున్నవి. మత ప్రాతిపదికమీద కొన్నిశక్తుల సమీకరణ ప్రయత్నాలు జరుగుచున్నవి. ఇటువంటి ప్రయత్నాలు దేశభద్రతకు, ఐక్యతకు విచ్ఛిన్నకరమైనవి. భారతదేశము మిక్కిలి బీదదేశము. తిండికి, గుడ్డకు కష్టపడుచున్నవారు అన్ని కులాల ప్రజలయందును, అన్నిమతాల ప్రజలయందును అసంఖ్యాకముగా నున్నారు. ఈ సత్యమును విస్మరించి మతము మొదలైన ప్రాతిపదికలమీద సమాజములోకొన్ని వర్గాల సమీకరణ జరిగి, వాని కొరకు ప్రత్యేక హక్కులను కోరుట దేశానికి అరిష్టదాయకమైనది. భారతదేశ చరిత్రను పరిశీలించినప్పుడు, యిటువంటి శక్తుల సమీకరణవలననే దేశము విచ్ఛిన్నమైనదని స్పష్టముకాగలదు. ఈ శక్తులు మతము మొదలైన సంకుచిత దురభిమానాలను పురస్కరించుకొని తిరిగి తలయెత్తుటకు ప్రయత్నించుచున్నవి. ఈశక్తుల విజృంభణయే పదునాలుగు సంవత్సరాల క్రింద దేశవిభజనకు కారణభూతమైనది. ఈనాడు మరొక పర్యాయము దేశ విభజనకు కారణభూతమైన శక్తుల సమీకరణను, విజృంభణను యెంతమాత్రము సహించుటకు వీలులేదు. ఆర్థిక ప్రాతిపదికమీద వెనుకబడిన ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించవలసియుండును. కాని యీపరిష్కారానికిమతముతోను, ప్రాంతముతోను, భాషతోను, కులముతోను, వర్గముతోను ముడిపెట్టుట దేశమునకు అనర్థకము కలిగించగలదు. ఇట్లు ముడిపెట్టుటకు ప్రయత్నించుచున్న శక్తుల విషయమై జాగ్రత్తగా నుండవలసి యుండును. ఈనాడు కాంగ్రెస్ ఆలోచించి, సముచితమైన నిర్ణయాలుగావించి వానిని సమర్థవంతముగా అమలు చేయవలసిన ముఖ్యాతి ముఖ్యమైన సమస్యలలో దీనిని ప్రత్యేకముగా పేర్కొనవలసియుండును. దుర్గాపూరులో జరుగు సభలు యీ అంశములను గుర్తించి, దేశానికి సరియైన మార్గమును జూపించ గలవని ఆశించుచున్నాము.

క్రొత్త నీడట కొత్త ఖిల్లాలు

మూడవ ప్రణాళిక!

మూడవ ఎన్నికలు!!

★

మన మూడవ ప్రణాళిక సిద్ధమైంది. మూడవ జనరల్ ఎన్నికలకు గూడా మనం సిద్ధమవుతున్నాం. ఇవి రెండూ పంచవర్ష ప్రణాళికలే. ఐదుశాలాలపాటు ఉండేవే. అందువల్ల రెండూ కలిసికట్టుగా ఖుజం ఖుజం కలుపుకొంటూ వస్తున్నాయంటే అతి సహజంకూడా.

మన ఆశయాలు ఆదర్శాలు గూడా ఒంటరే. సోషలిజం, సంక్షేమ రాజ్యస్థాపన— స్వాతంత్ర్యం ప్రజాస్వామ్యం కవలలు కదటండి సోషలిజం ద్వారా సంక్షేమం, సంక్షేమం ద్వారా అభ్యున్నతి, స్వాతంత్ర్యం ద్వారా పౌరస్వామ్యం, ప్రజాస్వామ్యం ద్వారా పునర్నిర్మాణం అనే నినాదాల వాలుగు స్తంభాల ఆటవలె వీనుల విందుగా కనులకు ఇంపుగా మనకు ఓపిక ఉన్నంతకాలం వినవచ్చు, వాని ఫలితాల చూడవచ్చును.

మూడవ ప్రణాళిక ముసాయిదా వివిధ స్థాయిలలో పరిశీలించబడి పునః పరిశీలించబడి చర్చింపబడి తర్కించబడి సవరింపబడి సరిదిద్దబడి మదింపు చేయబడి పలు తుదుపులు కొట్టివేతలతో చర్చలు సంప్రదింపులు సమాలోచనల ద్వారా నికర పరచబడినది. ఇది ఈ నెల 31, జూన్ 1 వ తేదీలలో జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో మరింతగా పదపోతపోయబడి నిశ్చయిన రూపంలో పార్లమెంటు ముందు ప్రత్యక్షమగాగలదు.

ఈ ముసాయిదా పూర్వపు రెండు ప్రణాళికలంత భారంగా లేకపోయినా పూర్తిగా భార రహిత స్థితిలో లేదు. దీని వ్యయభారం కొన్ని కోట్ల రూపాయలు వాని కన్నా పెరిగింది. దీనిలో చేర్చబడిన ప్రణాళికలు భారీవి భారమైనవి. వానివల్ల కలుగబోయే ఫలితాలు గూడా విస్తృతమైనవి, విశాలమైనవి.

మూడవ ఆర్థిక ప్రణాళిక రూపురేఖలు ఇలా ఉండగా మూడవ జనరల్ ఎన్నికలనబడే రాజకీయ అధికార సాధన ప్రణాళికకు వాగ్దానాల చిట్టా తయారీ ప్రారంభ దశలో ఉన్నది. అన్ని రాజకీయ పార్టీలు ఒక దాని బహిరవతలు లోపాలను అసరాగా తీసుకొని తమ తమ ఎలక్షన్ మానిఫెస్టోలు తయారు చేసుకుంటున్నాయి. వీని అన్నింటి పరమాశయం ఒక్కటే అధికార పట్టును ఎలా చేజిక్కించుకుందామా? అని, కొండకు వాగ్దానాలనే సెంట్రుకలకట్టి ఎలాలాగుదామా? అని.

కొద్దిరోజుల్లో భారత రాజకీయ ఆకాశంలో వివిధ రాజకీయ పార్టీల ఎన్నికల మానిఫెస్టోలనే గోలి టపాలు ఎగురగలవు. రంగురంగుల వాగ్దానాలు ప్రజకండ్ల మిరిమిట్లు గొలుపగలవు. ఈ రాజకీయ, ఆర్థిక బడేండ్ల ప్రణాళికలు చెట్టుపట్టాలు పట్టుకొని పురోగమింపగల ప్రజలను అభ్యుదయంవేపు పురికొల్పగలవు. వీటలువారకుండా జాతీయ ఐక్యతకు సీమెంటు వేయగలవు.

ప్రణాళికలంటే ఏమిటి? అవి ఆర్థికపరమైనవైనా రాజకీయ పరమైనవైనా భవిష్యత్తును చేజిక్కించుకొనేవి. భవిష్యత్తు అంటే దేశానిది ప్రజలదిను. లేకపోతే మట్టిదీ చెట్లదీ పుట్టలదీ అని ఏ ప్రబుద్ధుడు అనుకుంటాడులేండి! దేశంలోని 40కోట్ల ప్రజ, దేవుడు మేలుచేస్తే వచ్చే వాలుగయిదేండ్లలో మరో బదారు కోట్లజనం పెరగవచ్చు. వీరందరి భవిష్యత్తును చేజిక్కించుకొని వారందరి జీవితాలకు రూపురేఖలు దిద్దడం సామాన్యులమంది అయ్యే పని కాదు, రాజకీయ వాయకులమంది తప్ప. వారే సోషలిజాన్ని సంక్షేమాన్ని దివినుండి భువికి దింపగలరు అపరభగీరథులలా.

ఎన్నికలంటే ఏమిటి? ప్రజలు తమ ఓటును ఇచ్చి బడేండ్లవరకు భవిష్యత్తును ఇన్‌స్యూర్ చేసుకోవడమన్నమాట. మనకు హామీలు ఇచ్చేవారు ప్రణాళికల రచించేవారు వారి సేవలేకపోతే దినాలు గడుస్తాయా? (గడువవు) దేశభవిష్యత్తు అనే శాస్త్రపు తొక్క రెండు పళ్ళె ములభంటివి బడేళ్ళ ఆర్థిక రాజకీయ ప్రణాళికలు. ఎన్నికలవల్ల ప్రజాస్వామ్యంలో మూరెడు ముందుకు బారెడు వెనక్కుపోకూడదని ఎవరైనా తలుస్తే శుద్ధహారపాటు. మనది ప్రజలకొరకు ప్రజాప్రతినిధులచే నిర్వహింపబడే ప్రజాప్రభుత్వం గదటండి!

మన బడేండ్ల ఆర్థిక ప్రణాళికకు ఎన్ని కోట్లరూపాయలు కావాల్సిఉన్నా మొరార్జీభాయి ఆర్థిక అధిపత్యం ఉన్నంతవరకు ఫరవాలేదు. ఇండియాఎయిడ్ క్లబ్ ద్వారా డాలర్లు, రూబుళ్ళు, స్టెర్లింగ్‌లు, మార్కులు, యన్‌లు పుష్కలముగా లభించగలవు. వచ్చే ఎన్నికలకా? ఇదే దామాషాలో కొన్ని కోట్ల ఓట్లు కొన్ని లక్షల మైళ్ళ వాయకుల పర్యటనలు, కొన్ని వేల ఉపన్యాసాలు కావాలి. వీనికై ఎంతో శ్రమపడాల్సాలి, శ్రమపడాలి. మనున్న ఈ రెండుదేశ్ల ప్రణాళికలు వాస్తవంగా చారిత్రాత్మకమైనవి.

మూడవ ప్రణాళిక పాధించేదేమిటో ఇదిశేషలంచక్కుప్రశ్న. మొదటిరెండుప్రణాళికల ఫలితాలఅనుభవించి గూడా ఇట్టి ప్రశ్న వేసేవారుంటే దేశానికి నామోషీ అన్నమాట. మన ఆదర్శాలు ఆశయాలు పట్టుదల ఖచ్చితమైనవి నిశ్చయమైనవి వానితో ఇట్టి ఎన్ని ప్రణాళికలైనా అమలు జరిపి సాధించి తీరుతాం. క్రితం రెండు ప్రణాళికలలో జాతీయాదాయం వ్యక్తి సగటు అదాయం నిరుద్యోగం. ఉద్యోగ అవకాశాలు అన్నీ సర్వతోముఖంగా విజృంభించి పెరుగుతున్నవి.

జాతీయ ఐక్యతభావ సమైక్యతా సాధనకు తమధ్యనే రిపోర్టును సిద్ధం చేయించాం. దానినిబట్టి మత కలహాలు మటుమాయం కాకతప్పదు. ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం అమలు, తర్వాత సామూహిక జరిమానాలు, 144సెక్షన్ ప్రయోగం, కర్ఫ్యూ మున్నగు చర్యల వల్ల దెబ్బమీద దెబ్బ దెబ్బమీద దెబ్బ కొట్టబడ్డాయి మతపాశికత్వం మత కలహాలు శమించి చచ్చి ఊరుకుంటాయి.

[సిహెచ్]

ఆయుర్వేద వైద్య పట్టభద్రుల తొలి కన్వెన్షన్

జులై మొదటివారంలో హైద్రాబాద్ నగరంలో

హైద్రాబాదు, మే 27

హైద్రాబాదు ఆయుర్వేదిక్ మెడికల్ గ్రాజుయేట్ల అసోసియేషన్ తొలి కన్వెన్షన్ జులై మొదటివారములో జరుగనున్నది. దీనిని ప్రారంభోత్సవ చేయవలసినదిగా రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమ్‌సేన్‌సచార్ కోరబడినారు. బనారస్ హిందూ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టరు ఉడుప ఎ. ఎం.ఎస్., ఎఫ్.ఆర్.సి.ఎస్. సైంటిఫిక్ సెషన్‌కు అధ్యక్షత వహించగలరని డాక్టరు ధర్మానంద్ కేసర్‌వాని ఆయుర్వేదాలంకారు ఎం.డి.పి.హెచ్.డి. డాక్టరు ఎస్ బి.భ్వాన్, డాక్టర్ ద్వారకానాథ్ ఆచార్య అత్రిదేవ్ గుప్త ఈ కన్వెన్షన్ సభలలో పాల్గొనగలరని భావింపబడుతున్నది.

ఈ కన్వెన్షన్ నిర్వాహకులు నిన్న జరిపిన పత్రికా ప్రతినిధులగోష్ఠిలో సదస్సు ఉద్దేశ్యాల వివరిస్తూ ఆయుర్వేదం ఇతర ఆధునిక వైద్య విధానాలవలె ఎంతశాస్త్రీయమైనదో సమర్థవంతమైనదో దాని ప్రాశస్త్యం ఎట్టిదో వివరించారు. ఈ అంశాలను ప్రజలు ప్రభుత్వం దృష్టికి తేవడమే తమ లక్ష్యమని తెలిపారు. ఆయుర్వేదం ఇతరవైద్య విధానాలచే నయంకాని వివిధ వ్యాధుల ఎలానివారిస్తూ వున్నది తెలిపారు. (స్వ.వి.)

శ్రీ రాజమన్నార్ షష్టిపూర్త్యుత్సవ కమిటీ

విజయవాడ, మే 27

మద్రాసు హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, ప్రఖ్యాత తెలుగు కవయిత్త అగు శ్రీ పాలాల వెంకట రాజమన్నార్ షష్టిపూర్త్యుత్సవము సముచితరీతిని జరుపడానికి రాష్ట్రార్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన 22 మందిగల కమిటీ ఏర్పడింది. తేదీ ఇతర వివరాలు తర్వాత నిర్ణయింపబడుతాయి.

బీద ముస్లింలప్రగతికై నిధిని యేర్పాటు చేయాలి

వక్ఫ్‌బోర్డు ఉపసంఘ తీర్మానం

హైద్రాబాదు, మే 27

రాష్ట్ర ముస్లింవక్ఫ్‌బోర్డు విద్యా సాంఘిక సంక్షేమ ఉపసంఘ సభ్యులు గత బుధవారమునాడు డా. అబ్దుల్ అహ్మద్ యింటిలో సమావేశమై బీద ముస్లింల విద్య సాంఘిక ఆర్థిక అభ్యున్నతిని సాధించడానికై శాశ్వతనిధిని యేర్పాటు చేయుటకు నిశ్చయించారు. ఈ నిధికి ధర్మకర్తలు చాదర్ఘాట్ నుంచి ప్రభుత్వం నుంచి విరాళాలు సేకరిస్తూ దానితో పాటు బోర్డు ఆర్థిక సంఘం రూ. 50 వేలు ప్రత్యేకించునట్లు కృషిచేయాలని కోరుతూ ఒక తీర్మానం చేశారు.

హిమాయత్‌నగర్‌లోని ముస్లిం వక్ఫ్‌బోర్డుకు చెందిన ఖాళీ స్థలంలో విద్యార్థులకు హాస్టల్ నిర్మించాలన్న అభిప్రాయాన్ని సభ్యులు వ్యక్తం చేశారు.

హైద్రాబాదులో ఒక వృత్తి శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పి దానిలో బీద ముస్లిం విద్యార్థులకు శిక్షణ పొందే అవకాశములు కల్పించవలసిందని కోరుతూ సమావేశంలో మరో తీర్మానము చేయబడింది నిధి సేకరణ, విద్యార్థుల హాస్టల్ వ్యవహారములు చూచే బాధ్యతను మీర్జామహ్మదలీ బేగుకు శిక్షణ కేంద్రము యేర్పాటు చేసే విషయములో కృషిచేయవలసిందని సయ్యద్ మొయిదుకు సభ్యులు విజ్ఞప్తి చేశారు.

హైద్రాబాదులో ఒక ఆరోగ్య కేంద్రం యేర్పాటు చేయవలసిందని, ముస్లింబాలలకు మత విద్యబోధనకు తగు వసతులుకల్పించవలసిందని, జిల్లాలలోను గ్రామాలలోను యిప్పుడు నిర్వహించబడుతున్న మత సంస్థలను అభిమానించవలసిందని కోరారు.

భారతదేశానికి సోవియట్ సహాయం

శ్రీ పాటిల్ కృతజ్ఞత

కీవ్, మే 27

భారత ప్రజలకు సహాయ మిచ్చినందుకు సోవియటు ప్రజలకూ, వారి ప్రభుత్వానికీ, ముఖ్యంగా నికితా క్రుశ్చేవ్‌కూ, హృదయ పూర్వక కృతజ్ఞత వెల్లడిస్తున్నాను అన్నారు భారత ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్.

ఉక్రయిన్ మంత్రి వర్గ ఉపాధ్యక్షుడు బి. ఎల్టోవ్‌స్కీ, ఆయన గౌరవార్థం చేసిన విందులో ప్రసంగిస్తూ శ్రీ పాటిల్, భారత ప్రజలకు తమ శక్తివట్ల విశ్వాసమేర్పడడానికి సోవియటు సహాయం తోడ్పడిందని చెప్పారు.

(టాస్)

6 గురు కచార్ జిల్లా ఎం. ఎల్. ఏ. ల రాజీనామా

సిల్చార్, మే 27

సిల్చార్ కాబ్బులకు నిరసనగా కాచార్ జిల్లాకు చెందిన 6 గురు అస్సాం అసెంబ్లీ కాంగ్రెసు సభ్యులు తమ శాసనసభ్యత్వాలకు రాజీనామా లిచ్చారు. రాజీనామా లిచ్చినవారు వీరు:

కాచార్ డి.సి.సి. అధ్యక్షుడు శ్రీ నందకిశోర్ సింఘా, ఐ.ఎన్.టి.యు.సి కి అనుబంధింపబడిన కాచార్ గ్రామిక యూనియన్ అధ్యక్షుడు శ్రీ రామప్రసాదసేథ్, కరీంగంజ్ డి.సి.సి. అధ్యక్షుడు శ్రీ రాజేంద్ర మోహనదాస్, మాజీమంత్రి మహ్మదలీ, కాబ్బులలీ బర్లాస్కార్, శ్రీమతి జ్యోత్స్నాచాంద్రా,

పి.ఎస్.పి. సభ్యుడు శ్రీ విశ్వబాధత్యూబే, ప్రస్తుతము నిర్బంధంలో ఉన్న కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ గోపేన్ నామశూద్ర తుదకే రాజీనామాలు ప్రకటించారు. కాచార్ జిల్లానుండిగల ఒక కాంగ్రెసుసభ్యుడు గత మాసములో మరణించాడు.

ముగ్గురు కాంగ్రెసు ఎం.పి.లలో శ్రీ నిరన్ చంద్రలాస్కార్ తన రాజీనామాలేఖను లోకసభ స్పీకర్‌కు అందజేశారు.

ఉస్మానియా ప్రి. యు. సి. (సైన్సు) పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, మే 27

గత మార్చిలో జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ కోర్సు (సైన్సు) పరీక్షా ఫలితాలు ఈదిగువ ఇవ్వబడుతున్నవి:

మొదటి తరగతి మెరిట్ ప్రకారం:
2471 దేవేంద్ర ప్రకాశ్ నారెడి.
3445 సయ్యద్ ఖాదర్ అహ్మద్.

మరియు 318 3592 2514
3141 3582 2962 2572
3657 2537 3405 3444 3280
2463 2538 2997 2534
2654 3461 2531 698 2524
2543 2465 2468 3561
3816 2525 1032 1240
2464 2470 2532 2700
3662 477 820 2472 3762
700 1934 2491 62 3623
3499 3693 2781 2900
3446 3804 3382 3113
2598 2632 5 3811 2498
2554 508 3625 3765 2489
2775 1386 2718 2545
2786 1719 3235 3879
2759 2657 3535 1019
2063 2481 2506 2782
423 2576 3384 2592 2980
2949 1463 65 114

రెండవ తరగతి: 1 2 4 7 9 10
12 14 15 17 18 20 24 26
27 33 34 38 45 49 50 51
53 59 63 64 66 67 68 72
74 75 76 80 81 82 86 91
101 5 15 19 31 35 36 40
46 50 56 62 79 90 99 211
18 23 39 40 43 44 46 61
63 69 70 72 73 77 87 90
91 94 303 4 7 10 12 13
17 25 28 44 65 80 89 92
94 403 9 11 20 21 25 27
29 30 33 35 37 39 40 47
49 53 55 60 74 75 78 80
81 82 84 88 90 93 94 95
96 505 7 10 11 12 13 17
24 28 37 46 56 60 66 68
70 76 79 83 86 89 90 91
94 96 97 623 25 32 36 37
40 42 44 46 48 54 58 67
68 69 78 79 80 84 85 89
90 93 94 96 99 713 15 20
33 35 56 79 97 98 801 2
11 14 18 25 41 46 48 49
61 86 906 14 16 28 33 34
38 39 43 77 79 80 83 92
93 1017 18 24 27 30 33
37 40 41 42 55 68 95
1113 31 43 48 56 63 66
68 74 75 78 79 83 84 95
1200 3 4 8 17 18 27 35
38 42 43 45 48 50 55 56
61 67 68 69 71
73 77 78 80 85 88
89 90 93 1302 5 6 23 24
27 28 29 30 32 33 34 35
37 39 40 44 52 62 65 81
89 93 94 95 97 1408 15
16 22 27 28 32 40 42 46
47 51 53 57 61 66 68 69
71 72 74 75 84 85 91 92
1502 14 20 37 48 62 72
78 79 1632 44 67 87 93
1703 14 16 17 18 27 29
60 65 71 72 73 76 78 79
82 85 87 88 90 91 93
1800 1 2 3 5 8 20 34 50
57 58 60 67 69 71 77 78
79 80 81 83 88 89 92 93
95 97 1901 12 31 33 41
47 62 64 65 66 72 76 87 92
2023 26 37 78 80 83 85
2184 86 2213 55 87 2361
96 98 2407 8 42 62 67 69
73 74 75 76 77 79 80 82
83 84 87 88 92 96 2502
3 8 11 13 15 16 18 19 21
22 28 29 30 39 41 42 48
59 68 75 79 82 86 89 90
91 94 99 2600 17 29 33
34 42 44 46 53 59 64 65
70 75 80 86 88 92 93 96
2706 13 15 16 19 20 32
36 45 53 54 55 56 60 64
65 66 73 74 76 78 83
87 96 97 98 2801 7 12
16 26 27 29 30 35 37 38
42 43 45 46 47 53 56 59
62 67 70 75 84 85 87 88
91 92 94 95 96 97 2901
2 4 6 7 12 15 17 19 20 23
36 39 40 43 45 51 57 59
66 67 68 70 71 72 74 77
79 83 85 95 96 3007 12
14 38 47 48 51 54 55 61
70 72 80 81 82 89 92 94
96 99 3101 9 16 21 27
31 32 40 42 44 52 56 60
62 65 68 75 78 84 90 91
96 98 3200 3 12 23 24
30 45 48 50 55 61 63 64
66 71 74 95 98 3301 14
20 24 30 37 41 57 63 67
75 78 81 83 88 3407 11
13 31 39 40 43 47 48 50
51 55 60 69 71 72 73 76
77 79 80 81 82 84 85 86
92 95 98 3504 11 25
28 34 36 41 44 50 54 58
59 63 65 67 71 72 75 84
96 3604 29 31 32 36
37 38 70 71 89 3712 13
15 16 18 22 31 33 37 42
45 46 54 56 59 60 61 64
66 67 68 69 70 71 73 74
75 76 77 80 81 87 90 95
99 3809 10 36 37 38
46 47 52 72 80 85 91 92
99 3900 4 9 44 48 49
53 69 71 85 4011 84
85 88 4100 30 39 41
44 61 65 91 4208.

ప్యాసయినవారు: 3 8 11 19
30 31 35 36 37 39 41 44
52 54 56 58 60 70 73 77
79 87 97 100 4 9 21 22
23 43 57 59 64 67 75 76
77 78 83 84 88 93 96 97
213 16 17 19 20 26 27 28
31 36 38 41 42 59 68 79
83 84 93 95 97 98 300 2
6 8 9 11 14 16 20 22 24
26 27 36 38 41 53 55 72
74 82 86 88 90 91 93 96
97 98 402 5 6 7 12 15
24 26 32 38 43 44 46 51 58
65 69 72 79 86 91 97 98
506 9 25 27 30 32 35
36 44 51 54 57 58 69 62
65 67 72 73 75 81 602
5 7 8 9 12 15 38 39 45 59
63 75 77 86 88 92 95 701
4 6 7 8 11 12 16 29 45
52 54 55 58 63 64 66 68
69 74 75 78 80 81 83 85
88 803 5 6 7 10 13 17
58 69 77 79 82 87 90 91
901 8 15 22 25 31 42
48 51 54 59 63 64 66 69
71 74 75 76 82 84 87 88 90
91 95 96 1000 1 10 13
14 28 31 39 43 44 47 48
50 66 76 79 85 99 1100
11 20 21 23 26 30 33 35
39 45 47 53 55 59 60 67
71 77 80 82 86 88 89 92
96 97 1209 12 30 33
41 44 47 49 51 53 57 58
59 63 70 74 79 87 92 96
97 99 1300 4 8 9 11 13
14 16 17 18 19 21 25 26
31 36 38 41 42 43 48 53
54 59 60 66 69 74 75 78
82 83 88 91 96 98 1403
4 10 14 18 19 21 25 29
44 45 48 55 58 79 86 96
99 1511 13 16 24 27 35
36 38 40 42 44 45 46 54
59 61 74 75 77 81 83 84
87 94 1600 8 24 37 43
51 53 60 62 74 80 81 84
89 94 1702 8 11 15
22 31 35 40 45 46 49 50 52
62 66 75 80 81 94 96 97
98 99 1807 10 12 17
18 21 25 28 29 30 31 33
35 40 41 43 63 66 70 72
74 76 90 1902 3 4 7 8
10 11 13 14 18 19 22 23
40 45 51 52 54 55 57 58
63 70 71 77 82 83 85 86
88 89 91 94 97 2025 27 28
29 30 31 32 33 34 35 36
38 39 40 43 46 47 48 57
61 68 79 84 2136 39 66
68 70 71 74 75 79 2212
19 20 21 22 23 26 30 52
57 59 72

గోలకొండ పత్రిక వ్యాసానుబంధం

హైద్రాబాదు. 28 - 5 - 1961 ఆదివారం

సరియగు

జీవన స్రవంతి

నవల

శ్రీ పుచ్చా హృషికేశ్

'అత్తాయి' [illegible] మంచి "పెల్లాం" కని యివ్వాలి - యేం!

అని ముద్దొచ్చే మాటల్తో అన్నాడు రవి. అందరూ పక్కున నవ్వారు. రవికి బిడేండ్లు నిండాయి! ఆ బిడ్డ ముద్దు మురిపాలు చూడకుండా రఘుపతి మరణించాడు.

పెండ్లయి ఏడాదైనా కాలేదు ఇక మూడు నెలలలో బిడ్డతల్లి కాబోతూన్న కమల మేనల్లుడు రవి కానించిన అదేశానికి యేం చెప్పాలో తెలియక సిగ్గుతో తల వంచుకుంది.

పిచ్చి వెధవా! పెల్లాం కాదు' కాయనా! పెండ్లాం అను అన్నది మేనత్త శాంతమ్మ.

తండ్రిని పోగొట్టుకున్న రవి అంతకాలెప్పుడెళ్తాడో అని కంటి నించా నీళ్లు నింపుకున్నది సీతమ్మ- రఘుపతి భార్య. పతి పోయి ఏడాది అయింది. రవి ఒక్కడే కుమార్డు. వేరే సరిసంపదలు యేవీ లేవు.

రఘుపతి చెల్లెలు శాంతమ్మ రవిని పెంచుకుంటానని- తనకున్న పెంకుటిల్లు, రెండెకరాల మాగాణీ రవికి ఇస్తానని చెప్పి సీతమ్మను ఓదార్చింది.

"ఒదినా! నీవు నాతోపాటు కాలక్షేపం చేయటానికి నాకేం అభ్యంతరం లేదు. రవి అంటే అన్నయ్యే కాదు, మాఆయనకూ పంచప్రాణాలు. ఆయన బ్రతికి వున్నప్పుడు ఆనేవారుకదా "రఘుపతి చాల పనివాడు. ఇంకా పిల్లా పాపా కనే వయస్సుంది. రవిని మనకిస్తే బావుండును" అని. కనుక నీకేం గడవకపోదు. నేను నాకపోతే మీ అన్న గోపాలం మాత్రం చెల్లెల్ని ఆదరించక విడుస్తాడా?" అన్నది శాంతమ్మ.

ఇంతలో గోపాలరావు కోర్టు నుండి తిరిగి వస్తూ- యేం శాంతమ్మా యెప్పుడు రావడం? క్షేమమేనా? అన్నాడు. ఉదయం బండికి వస్తానాయనా! సరేగానీ! మీ అల్లుడు బలే వరం కోరాడు వాళ్ళత్తయ్యను. తెలుసా! అన్నది శాంతమ్మ.

యేం అన్నాడేం రవికి

మీఆవిణ్ణే అడుగూ, అని దీర్ఘంగా అన్నది శాంతమ్మ.

కమలా! ఏమన్నాడేం మవ అల్లుడు?

కమల సిగ్గుతో "చెప్పరా మీ మామయ్య అడుగుతారు" అన్నది.

అత్తగారి ఆజ్ఞను శిరసావహించే అల్లుడులాగ, సంబరపడుతూ-"మరేం- యెల్లటి పెండా—డాం-మాయ్యా!" అన్నాడు రవి వచ్చీరాని పలుకులతో.

ఓహో!హో!- బలే వరంరా-రవీ. (చెల్లాయిని చూసి) సీతా, నాకు యింతకన్నా గొప్ప అల్లుడు రొరుకుతాడా- శాంతమ్మ ఆస్తి యిస్తుంది- నేను చదివిస్తాను. ఇద్దరు అత్తయ్యలు వుండగా వాడికేం లోటు అన్నాడు అన్నాడు గోపాలరావు

అదేమిటి! ఆస్తి యిచ్చినవారు చదివించలేరా?

చూద్దాంగా- ఏపాటి కట్నం యిస్తావో- అని యీర్ష్యగా అన్నది శాంతమ్మ.

గోపాలానికి రు. 30 లు నెల జీతం. ఆస్తి ఏమీ లేదు. రెక్కల మీద బ్రతకాలి. బావగారు రఘుపతి సహాయంతో తనూ ఒక యింటివాడు అయ్యాడు. బావగారే చదువులకూ, వివాహానికీ, మరి ప్రతి విషయానికీ చాల అండగా వుండేవాడు. ఆయనే యిక బిడేండ్లు బ్రతికి వుంటే గోపాలాన్ని యే గవర్నమెంటు వుద్యోగంలోనో ప్రవేశపెట్టేవాడే. పాపం! గోపాలరావుకు వుద్యోగము దొరక్క ప్లీడర్ గుమాస్తా పనిలో ప్రవేశించాడు. అదీ బావగారి చలవే అంటాడు. ఆయన ప్లీడరే చేస్తూ, గోపాలరావుచేత గుమాస్తా పనులన్నీ చేయిస్తూ, కొంత పని నేర్పాడు. బావగారు పోవడం రవికే కాకుండా తనకూ దురదృష్టమే అని చింతిస్తూ--

"అన్నిటికీ ఆ భగవంతుడే వున్నాడు. ఆయన నిర్దయుడు కాడు" అని శాంతమ్మకు జవాబు యిచ్చాడు. గోపాలరావు ముఖవైఖరి- ఆతనిలోని బాధను గ్రహించి, శాంతమ్మ విచారిస్తూ యిలా అన్నది.

"అన్నిటికీ నీవన్నట్లు వాడి అనుగ్రహం వుండాలి- మన పెద్ద వాళ్ళంతా పోయారు- ఇక మన మూడు కుటుంబాలకూ నీవే మెగాదిక్కు- మా అన్నయ్యకూ నీవంటే మహా ప్రేమ. తనకు జబ్బు రావడం వల్ల నిన్ను వృద్ధిలోకి తీసుకొస్తే- మా అందరికీ అండగా వుంటావని ఆసించాడు. జిల్లాకోర్టులో వాదిస్తూనే గుండె పగిలి అక్కడే కుర్చీలో కూలబడ్డాడు. పాడు జబ్బు హఠాత్తుగా నిండు ప్రాణాన్ని పొట్టపెట్టుకుంది" అని శాంతమ్మ, గతాన్ని విస్మరించి కండ్లు తుడుచుకుంది సీతమ్మను చూసి—

చూడు వదినా- రవి ఐదేండ్లు నిండని వసికూన "అమ్మా" అని దిగులుపడతాడేమో- నీవు రవితో పాటు నా దగ్గరే వుండు. అప్పుడప్పుడూ గోపాలాన్ని వచ్చి చూసి రావచ్చు. ఆయనదీ చాలీ చాలని సంసారం నీకూ, నీ బిడ్డకూ యిటు నేనూ, అటు మీ అన్నయ్యా వుండగా యే లోటూ రాదు అన్నది శాంతమ్మ.

విచార సముద్రంలో మునిగివున్న సీతమ్మ "మీ యిష్టప్రకారం చెయ్యండన్నట్లుగ మౌనం వహించింది.

శాంతమ్మ సలహాప్రకారం గోపాలరావు, సీతమ్మను, రవిని ఆమె గ్రామం వెంకటాపురానికి పంపించివేశాడు.

... ...

"బాల వాక్కు బ్రహ్మ వాక్కు" అన్నట్లు బాల రవి కోరినట్లుగ కమలమ్మ తోలుమాలు కుమార్తెనే కన్నది. పాపకు ముద్దుగ "ఉష" అని రెండక్షరాల పేరు పెట్టారు ఆ దంపతులు.

సీతమ్మకూడ కమలమ్మ పురిటికి అన్నయ్య గోపాలం యింట్లో నేవుంది. కోడలు పుట్టినందుకు సీతమ్మ ఆనందానికి అంతులేదు. ఈ శుభ వార్త శాంతమ్మ విని, కోడలికి కానుకలు పంపించింది.

(2)

ఆమె పేరు రూపవతి. పేరుకు తగినట్లు ఆమె అపరరతీదేవి. అందాల భరిణ. చక్కని అంగసౌష్టవం మెరుపు తీగవలె మెరిసిపోతూన్న శరీరం- పూర్ణచంద్ర బింబంలాంటి ముఖం. కమల రేకులవంటి నయన ద్వయం- ఆమెను వర్ణించుటకు పుట్టించిన ఆ కమలాసనునికే శక్యం కాదేమో! ఇంతకూ ఆమె తలిదండ్రులెవరో ఆమెకే తెలియదు. యోగజాతకం వక్రించిందేమో! సానికొంపలో పెరిగింది. రతిశాస్త్రంలో విద్వాన్ని మరిపించజేయు లావణ్యవతి అయింది. ఎందరో రాజులు, కవులు, గాయకులు రసికులు ఆమె యింట పడిగాపులు పడియుంటారు.

ఆమె సౌందర్యాన్ని ఆరాధించే వాళ్లు కొందరు- ఆమెకై పలుకులూ ముద్దుట్లూ తిలకిస్తూ కాలయాపన చేయు ధనికులు కొందరూ - ఆమె యవ్వన లావణ్యాన్ని దోచుకోవాలన్న రసికులు కొందరు - ఆమె పసిడి బుగ్గలను - ముఖాన్ని - కోమల దేహాన్ని అత్యంత ఆలింగన చుంబనాదులతో తనివి తీరగ తృప్తిచెందాలని కొందరు - ఆమె పాదాలముందు సర్వం ధారపోసి దాసులౌదామని కొందరూ-ఆమె ప్రేమ సుధారసాన్ని పొందాలని కొందరు - అందని మాను పండై అనుభవించే అర్హతలేదే అని కొందరు యింకా అనేక అభిప్రాయాలతో తహతహలాడుచూ ఆమెగృహం యింద్ర దర్బార్ చేసి సందడికొల్పుతూంటారు.

ఇలా వచ్చేవాళ్లు పోయేవాళ్ళతో కోలాహలంగాయున్న ఆ ఇంట నొక మృదంగ విద్వాంసుడు ఆమె అంతరంగిక ప్రియుడుగనూ ఆమెయందు సర్వాధికారిగనూ యుంటాడు.

రూపవతపు మధురమైన కంఠంతో పాటకచ్చేరీలు నాటకాలు, హరికథా కాలక్షేపాలుచేసి విశేష కీర్తి-ధనం ఆర్జించింది. ఆమె సంగీతానికి అపర సరస్వతి- నాట్యానికి దేవదాసి - రూపానికి పందె-వేస్తే ఊర్వసి, తిలోత్తమలు ఓడిపోతారేమో!ఆమెనుఖించుటకేజన్మించిందట! జీవితమంతాఆనంద సుఖభోగాలతో తరించాలట. సుఖించుటకే జీవితం చాలకపోతే యిక దుఃఖించటానికి వ్యవధిఏది? అంటుంది. కనీసం దుఃఖభరాయిష్టమైన మాటలు కూడ వినుటకు అంగీకరించదు. నాటకాలలో అట్టి బాధాకరమైన పాత్రలు ధరించదు. తాను తినని వస్తువులు తినాలి - చూడని దృశ్యాలుచూడాలి వినని అత్యంత ఆశ్చర్యకరమైన విషయాలువినాలి. జీవితం సరిపోతుందా? అని అనుకుంటూ వుంటుంది.

"రూపా! నీ సందర్యానికి ముగ్ధులైన వారిని కవ్విస్తూ మత్తెక్కిస్తూ పిచ్చికుక్కలనుచేసి ఆడిస్తూవుంటావు. అది నీ హాబీ! - నిత్యం మన యిల్లు వినోదాలతో విమర్శనలతో పువ్వాసాలతో - ఆటపాటలు, సంగీతం - ఒద్దికలు, నాటికలు, యిత్యాది ప్రోగ్రామములతో ఓ రేడియో కేంద్రంలా తయారైంది. నీకు సుఖమేగాని, దుఃఖమంటే ఏమిటో తెలియదు. దరిద్రబాధ అంతకన్నా తెలియదు కాలం యెప్పుడూ ఒకే రకంగా గడవదు సుమా! నేనూ యీ ఆనందమయ జీవితంకొరకై మీ యింట్లో చేరాను. కనీసం నీ జీవిత చరిత్ర నీకు తెలియకపోయినా నా చరిత్ర చెప్తాను. నీకు దుఃఖం కలిగించకుండా క్లుప్తంగా వినోదంగానే చెప్తాను వినవూ" అని ప్రాధేయపడ్డాడు మృదంగవిద్వాంసుడు దాను. "ఊహ" చెప్పు అన్నది రూప విసుగ్గా.

"నేను సర్వసంగ పరిత్యాగినై భిక్షాటనచేస్తూ వాడవాడల తిరుగుచూ మీ యింటికి వచ్చాను. సన్యాసి అయినా నాకు బాధలు తగ్గలేదు. శరీరం కృశించి పోయింది. వేళకు భిక్ష దొరక్క- చలికి - ఎండకు, తాళలేక నా జన్మను నేనే నిందిస్తూ మీ యింటి అరుగుమీద నిద్రించాను. మీ అమ్మ అంటే నీ పెంపుడుతల్లి నన్నులోనికి ఆహ్వానించి, ఆదరించి గొప్ప మృదంగ విద్వాంసునిగచేసింది. నిన్ను సహస్ర కండ్లతో కాపాడమని ఏ కష్టం తెలియనీయక చూడమని చెప్పి మరణించింది. అమ్మ మరణం నీకు గుర్తుంది కదూ! (అప్పటికి నీకు పదేండ్లు వుంటాయి. మరినాలుగేండ్లకు నీవు వయస్సు వచ్చిన జాణవైనావు. అప్పటికి నాకూ ముప్పది సంవత్సరాలు నిండాయి. నీ కులవృత్తి పడుపు వృత్తి కనుక మీ అమ్మకోరిక ప్రకారం నిన్ను మొదటిసారిగ నేనే అనుభవించగలిగాను. తదుపరి యీ వృత్తిలోనే నీవల్ల డబ్బు సంపాదించి నీకు అన్ని విద్యలూనేర్పి సమర్థురాలైన కళాదేవతగ తీసుకు రాగలిగాను. ఇంతకూ నీకు నేను చెప్పదలచుకున్నది యేమంటే మనం ఉభయులమూ సానికులంలో పుట్టినవారముకాము. పూర్వసంచిత పాపకర్మ ఫలంకొద్దీ యీ నరకంలో పడ్డాము. నీవు నీ కళనే ఆరాధిస్తూ యే రూపవంతునో హృదయాది దేవతగ పూజించి సుఖపడమని నా కోరిక" అన్నాడు దాను.

"ముగిసిందా? నీ పుపన్యాసం" అన్నది రూప.

"ఆ ముగిసింది విచారాన్ని కష్టాలను దిగమింగి క్లుప్తంగా చెప్పాను. ఇంక నీ యిష్టం - ఆలోచించుకో రూపా!" "ఊ - సరేలే" అని చరచరా తన గదిలోకి వెళ్లిపోయింది. దాను ఓ నిట్టూర్పు విడచి మృదంగం తీసుకొని సాధనా లోకంలోకి వెళ్లిపోయాడు.

(3)

ఆరోజు ఉష పదమూడవ జన్మదినోత్సవం. గోపాలరావు యిల్లు సందడిగా వుంది. శాంతమ్మ, సీతమ్మ, రవి ఒకరోజు ముందుగానే హాజరైనారు. శాంతమ్మ, సీతమ్మలు ఉష తెలివితేటలు, విద్యాసక్తి, చక్కదనం యిత్యాది సుగుణాలను తెగ పొగుడుతూంటే, రవి లోలోన మురిసిపోతున్నాడు. మత్తెదువులు మంగళహారతి పట్టుతూ చక్కగా పాడుతున్నారు. పెద్దలందరూ ఆశీర్వదనాలు దీర్ఘంగా పలికారు.

ఏం? పెండ్లికొడకా, మా అమ్మాయిని చూడ్డానికైనా రాలేదేం బాబూ! ఈ సంవత్సరం తీరికైంది కాబోలు! అన్నారు పెద్ద పేరంటాలు. రవి చిరునవ్వుతో మౌనం దాల్చాడు.

ఇంతలో శాంతమ్మ అందుకుని "మావాడికి ఎంతసేపూ పుస్తకాలు, శాస్త్రతీరికవుంటే పుస్తాలు. ఇది తప్ప వేరే పని యేం చేతకాదు" అన్నది.

భోజనంకూడ చేతకాదా? అన్నది ఉష నవ్వుతూ. ఆహా! నీవు తిని పిస్తావులే! తొందరపడకూ- యిక ఒక్క సంవత్సరం- ఆ మూడు ముళ్లు మావాడిచేత వేయిస్తే-అన్నమే తిని పిస్తావో- జోలే పాడ్తావో" అని శాంతమ్మ అంటూవుంటే వచ్చిన పెద్దలందరూ "పక్కున" నవ్వారు.

ఈడూ-జోడూ- ఇద్దరూ రతీమన్మథుల్లా వున్నారు, తొందర్లో చేసేయండి- "శుభస్య శీఘ్రం" అన్నది మరో మనలమ్మ.

ఆరోజు పండగ అలా సంతోషముగా ముగిసింది. మరునాడు శాంతమ్మ రవితో ప్రయాణమైంది. ఉష ఆ సంగతి తెలుసుకొని, బావతో ముచ్చటించాలని వచ్చింది. రవి సూట్‌కేసు సర్దుకుంటూ నాన్నాడు.

(ఇంకావుంది)

గోపదక్షేత్రం

శ్రీపాంకోటేటి రామలింగేశ్వరరావు

శ్లో॥ రేవా తీరే తపః కుర్యాత్
మరణం జాహ్నవీ తటే
దానం దద్యాత్ కురుక్షేత్రే
గౌతమ్యాం త్రిదయా నరం.

తపమునకు మేలు నర్మదా తటిని మునిని,
తనువు వాయంగఁ దగు గంగ తటము నందు,
దానమునకుఁ గురుక్షేత్ర ధరణి తగును
త్రితయ మొప్పును గౌతమీ తీరమందు.

అనగా తపస్సు చేసిన నర్మదా తీరమునచేసిన సిద్ధించును. మరణించినచో కాశీతీరమున మోక్ష ప్రాప్తి కల్గును. ధర్మక్షేత్రమయిన కురుక్షేత్రమున ధర్మ మాచరించిన కోటిగుణితమగును. గౌతమ మహర్షి యీ మూడు వరములు గౌతమీతీర వాసులకు ఈశ్వరుని వలన పొందెను. గోదావరీతీర వాసులెల్లెరు ధన్యులు. పశ్చిమ గోదావరి జిల్లా కోవూరను నామాంతరము గల గ్రామమున యీ గోపద క్షేత్రము లేక గోప్పాద క్షేత్రము వెలసియున్నది. దీని మహాత్మ్యము వర్ణింప ఆదిశేషునకైన నలవికాదని పురాణములు ఘోషించు చున్నవి. అయినను నేను గ్రంథముల సేకరించినంతవరకు యీపవిత్రక్షేత్ర మహాత్మ్యము వెల్లడించిన భక్తలోకము క్షేత్ర ప్రత్యేక విశిష్టతను గుర్తించెదరనెడి కుతూహలమే నన్ను యీ రచనకు పురిగొల్పినది.

పూర్వము నారద మహర్షి సత్యలోకమునకువెళ్ళి అచ్చట శతానందుని గాంచి పితామహుని తాను ఒక్కనదీ తీరమున గోపాల దివ్యాలయ విరాజితమైన గొప్ప క్షేత్రమును పుణ్యస్థలమును దర్శించితిని గాన దాని మాహాత్మ్యమును వెల్లడించుమని, తనను కృతార్థుని చేయమని కోరెనట. అట్లు ప్రార్థించగా ఆ శారదా మనోహరుడు "ఓ నారదా! నీ వడిగిన గోపద క్షేత్ర మాహాత్మ్యమువర్ణింప శతవత్సరంబులయిన చాలవు." కాని, సంగ్రహ రూపంబున తెల్పెదనని యీ దిగువ విధమున చెప్పెనట.

పూర్వకాలమున కశ్యప, అత్రి, భరద్వాజ, విశ్వామిత్ర, గౌతమ అగస్త్య, వసిష్ఠ, కౌండిన్య, జామదగ్ని, వైశ్య, భార్గవ, కవి. గురు, వ్యాస, పరాశర, మైత్రేయ, కణ్వ, భృగు, అంగీరస ప్రముఖులయిన మునులు యీ క్షేత్రమున వసియించి తపోనియములను ఆచరింపు చుండిరి. అంత యీ మహామునులందరు లోకకళ్యాణార్థమై ఒక్కనదిని పుణ్యనదిని ప్రవహింప సమకట్టిరి. అట్లూహించి వార్లయొక్క నిజతపోమహిమాతిశయముచే ఒక్క గోవును సవత్సంబుగా సృజియించిరి, దానిని గౌతమముని సస్యక్షేత్రముపై విడచిరి, ఆ గోవు సస్యమును మేయుచు విచ్చల విడిగా సంచరించు చుండగా గౌతమ ఋషి పట్టరాని కోపముతో ఆ గోవును కుశ (దర్భ) యష్టిచే వారించెనట. ఆ మాయ గోవు దర్భ గడ్డితో వారించిన మాత్రమున మృతి చెందెను. అంత ఆ గోవు శరీరము నుంచి చూచువారలకు అద్భుతము తోచునట్లు ఒక దివ్య తేజస్సు వెడలి సూర్యబింబమున గలసెను. దానిని చూచి గౌతమ మహర్షి భయ విస్మయములుచెంది గోవును వధించిన పాపమునకు మిక్కిలి విచారించి, దైన్యముతో మునులందరికి వృత్తాంతము తెలిపెను. మునులతో యీ పాప పరిహారమునకు మార్గము తెలుపు మనెను. అంతట అందరి మునిగణము అనుమతిని వశిష్టమహర్షి గౌతముని ఈశ్వరుని జటాజూటమున నివశించెడి గంగ యీ గోవుయొక్క మృతకళేబరముపై ప్రవహింపచేశి యీ తీరమున గోపాలమూర్తిని ప్రతిష్టచేశిన పాపరాశి వినాశమగునని తెలిపెను. అంతట గౌతముడు ఉత్తరాభిముఖుడై చని చని తపోధనకేగీయమాన మయిన త్ర్యంబకమను పుణ్య క్షేత్రమునకువచ్చి అచ్చట అధివసించి ఈశ్వరుని గూర్చి ఉగ్ర తపం బొనర్చెను. అంతట గౌతముని తపస్సుకు మెచ్చి ఈశ్వరుడు సాక్షాత్కరించి నీ యిష్టమువచ్చిన వరములు వేడుకొన మనెను. అంత గౌతముడు ఈశ్వరుని జటాంతర్గత యగు గంగ ఒసగి తనచే హతమైన గోవుపై ప్రవహింపచేసి తన్ను పాపదూరునిగా చేయమని ప్రార్థించెను. అట్లు పన్నగాభరణుడు వరంబు లొసగి అంతర్ధాన మయ్యెను. అంతట గౌతముడు తన నిజమందిరము గూర్చి వెడలుచుండగా గంగ శివుని జటాజూటము నుంచి వెల్లువలై వెను వెంటనే ఏతెంచెనట అట్లు ఆనది బహుదేశములు దాటుచు గోవుయొక్క మృత కళేబరముపై ప్రవహించెను. అంతట దేవతలు పుష్పవృష్టి గురిపించిరి. గౌతమ మహర్షి భాగ్యము గుదించి మునులందరూ పొగడిరి. ఆనంద పరవళుతైన గౌతమునిని ప్రార్థించి కశ్యపాత్రి భరద్వాజ విశ్వామిత్ర వశిష్టాగస్త్య కౌండిన్యాది మహామునులు ఆ మహానదిని సప్త ఖండంబులుగా చీల్చి తమ తమ నామధేయములతో గొనిపోయి సాగరమున కలిపి కృతార్థులైరి.

ఆ వెనువెంటనే గౌతమ మహర్షి ఈశ్వరాదేశాను సారము అచ్చట శ్రీకృష్ణునిగూర్చి దలంచుచు తపము చేయగా ఆ భక్తవత్సలుడు గౌతముని తపస్సుకు మెచ్చి రుక్మిణీ సత్యభామా సమేతముగా గోపాల విద్యాకృతితో గౌతమ మహర్షికి సాక్షాత్కరించెను. అంతట గౌతముడు "ఓ దేవా! యీ నదీ తీరమున నాచే ప్రతిష్టితుండవై నన్ను కృతార్థుని చేయు"మని వేడుకొనెను. ఆ వాసుదేవుడు "గౌతమా! నీవు కోరిన తెరంగున అర్చారూప పరిగ్రహుండనై అచంద్ర తారార్కముగ వరద గోపాలుండను నామముతో నే నిచ్చటనే వశియించి కలకాలము వైఖానసులగు నీ గోత్రజులచే నర్చింపబడెదనని అనతిచ్చెను." మరియు గోపదాంకితమైన స్థలము అప్పటినుంచి గోపద క్షేత్రమనిన్నీ, గౌతమమహర్షిచే గంగ భూమండలమునకు తేబడుటచే గౌతమి అనియు, గోదావరి అనియు, పుణ్య నామములచే విఖ్యాతి నొందునని విష్ణువు అనతిచ్చి అంతర్ధాన మొందును. మరియు యీ పవిత్ర గోపద క్షేత్రమున యీ అఖండ గోదావరి స్నానమొనర్చి వరద వేణు గోపాలస్వామిని అర్చించు వారకు సర్వణశ్వర్యములు ప్రసాదించి స్వర్ణస్తేయ సురాపాన గురునారీదమన బ్రహ్మ హత్యాది మహా దురితములన్నింటిని హరించి తుదిని విష్ణులోక ఫలప్రాప్తి ఒనంగెదనని పురుషోత్తముడు అనతిచ్చెనట. అంత గౌతమ మహర్షి అతిఆనందమున ఆవరద గోపాలమూర్తిని వైఖానస ఆగమోక్త ప్రకారముగ నిఖిల మునీంద్ర సహాయమున శుచి ప్రదేశమున ప్రతిష్ట గావించి దివ్యఉదకములచే స్వామిని అభిషిక్తుని కావించెను.

ఈ పుణ్యస్థలమున గోవుయొక్క పాదచిహ్నములు గోపాదములు యీ నాటికి అగపడుచుండును. యీపవిత్ర స్థలమున గోపురాంబ (కొవ్వూరమ్మ) అనునామముతో అంబికాదేవి కూడ భక్తులను అనుగ్రహించుటకు వెలసియున్నది. ఈవిధమున బ్రహ్మ గోపద క్షేత్ర మహాత్మ్యము నారదునికి వెల్లడించెనని స్కాంద పురాణమునకలదు.

తే॥ గీ॥ గోపద క్షేత్ర మందున గాపురంబు
గౌతమీ దివ్యతోయాన గానానంబు
ధరణి వరద గోపాలుని దర్శనంబె
దురిత దూరులకే కాని దుర్లభంబు॥

ఇట్టి మహా గోపద క్షేత్రము కొవ్వూరు అని ప్రస్తుతము పిలువబడే గ్రామమున పశ్చిమ గోదావరిజిల్లాలో వుండి యున్నది. కాశీ ప్రయాగ గంగ తెచ్చే వేలాది యాత్రికులు కోటి లింగములు, గోపద క్షేత్రమున స్నానమాచరించి యిప్పటికి నిరంతరం దర్శించెడి దివ్యయాత్రాస్థలమై ఒప్పారు చున్నది.

ఇంకను యీ దివ్య క్షేత్రమున చోళ మహారాజులనాటి ప్రాచీన కాలమున ప్రతిష్టింప బడిన చౌడేశ్వరాలయము కలదు.

మరిన్నీ యీ దివ్య క్షేత్రమున శ్రీ చైతన్య మహాప్రభువు అప్పటి దక్షిణ హిందూ దేశపు గవర్నరు అయిన రాయి రామానంద్‌ని కల్సుకున్న దివ్య క్షేత్రమగుటచే యీ క్షేత్ర రాజమున ఆంధ్ర దేశమున కెల్ల కేంద్రమై వెలసెడి శ్రీ రామానంద గౌడీయమఠము వెలశియున్నది. యీ మఠమును సందర్శించుటకు దేశదేశాల నుండి భక్తులు వచ్చెదరు. ఈ క్షేత్రమున జగద్గురు శంకరాచార్య మఠము ప్రతిష్ఠితమై దేశము నలుమూలల నుంచివచ్చు సాధువుంగవులకు ఆలవాలమై ఒప్పుచున్నది.

వర్తమాన యుగమున మహామండలేశ్వర శివానందమహర్షి తమ భారత దేశ పర్యటనలో యీ క్షేత్రరాజమును సందర్శించి యున్నారు.

మరియు పెక్కు ఋషిగణములచే అవతారమూర్తిగా కొనియాడబడ్డూ శ్రీ సాయి బాబా, హజరత్ బాబా జాన్, టాబుద్దీన్ బాబా, నారాయణ మహారాజ్, ఉపాసినీ మహరాజ్ ఆదిగా గల పంచ సద్గురువులచే ఆదిపురుషునిగా కొనియాడబడ్డూ లక్షలాది భక్తజనానీకముచే భగవంతునిగా కీర్తింపబడుతూ యున్న అవతార్ శ్రీ మెహెర్ బాబా వారు రెండు పర్యాయములు యీ గోపద క్షేత్రమును సందర్శించి వారి పాదపద్మములచే పునీతమయిన యీ దివ్యస్థలిని శ్రీహరి విగ్రహ ప్రతిష్ట, ఆలయ నిర్మాణము చరిత్రాత్మకముగా జరుగనైయున్నది. ఆలయ నిర్మాణము పూర్తికాబడు చున్నది. ఈ క్షేత్రమున కనతి దూరమున పట్టపాచల మహాక్షేత్రము, మహానందీశ్వర దివ్య క్షేత్రములు కలవు.

ఈ క్షేత్రమునకు మహాశివరాత్రి పర్వమున గొప్ప ఉత్సవము జర్గును. లక్షలాది యాత్రికులు పరిసరముల నుంచి వచ్చి తీర్థమున గ్రుంకునిడి. స్వామిని దర్శించెదరు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, భారత కేంద్ర ప్రభుత్వమువారు యిట్టిప్రాచీన మహాదివ్య క్షేత్రముల పునరుద్ధారణ యాత్రికులకు వలయు సౌకర్యములు కల్పించి తరుణోపాయములు కల్పించి భక్త ప్రజానీకము మన్ననలకు గురియగుదురని ప్రార్థించు చున్నాను.

ప్రభాతము

శ్రీ భమిడి శ్రీనివాసశర్మ

మ్రోగింది మ్రోగింది ప్రభాత భేరి
రేగింది రేగింది రాగ జ్వాల
బంగారు రేకుల కమల పత్రముపై
విరిసాయి నీ నీల హిమబిందువుచు
హేమ కంకరా రావములు విను వీధి నుండి
ఝంకార భృంగాల మృదు తుందాలతో
మరంద బిందువుల మృదు సందోహముతో
విరిసాయ కుసుమాలు తొలి సంజలో
తెలివెన్నె ఉపస్సులలో లీలావిలాసిని
ఉషా రాగిణి అంజలించింది
నృత్య సమ్మోహముతో జలక మాడాయి
జల జాల లీనింగిపై విహరించే రాజ హంసలు
కిలకిలా రావాలు చేశాయి
విను వీధిలో నున్న విహంగములు
బంగారు జలతారు పరికిణీ తెరలతో
విహరించారు అప్సరసలు వినువీధిపై

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే సువర్ణసిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకుజీవించటానికి ఇచ్చును, ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు:
ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్,
నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్
హైద్రాబాదు.

వసంతకుసుమాకరము
అతిమూత్రము,మదుమేహమునివారించిమంచి బలమునిచ్చును
సిద్ధమకరధ్వజము
రక్తపుష్టి నరములపటుత్వము బలము సంతోషముకలిగించును.
స్వర్ణక్ష్వాదరసము
అగ్నిమాంద్యము అజీర్తి పోగొట్టును.
శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును
శ్రీభుజంగరాజైవద్యశాల
తాళ్లరేవు(పోస్టు)తూర్పుగోదావరిజిల్లా.

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

28-5-1961 ఆదివారము నుంచి 3-6-1961 శనివారము వరకు

గ్రహగతి: మీనములో 28 వరకు శుక్రుడు- మేషములో 28 నుంచి శుక్రుడు-- వృషభములో రవి-బుధుడు- కర్కాటకములో కుజుడు - సింహములో రాహువు- మకరములో శని, గురులు - కుంభములో కేతువు- తులా, వృశ్చిక, ధనుర్మకరములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈ వారము లాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. కాని శత్రుభీతి, ధన నష్టము, వైరము, భీతి, హానిని విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 28 వరకు ఐశ్వర్యము 28 నుంచి ఆరోగ్యము. 28, 3 తేదీలు మంచివి. అశ్విని- అకారణ శత్రుత్వము. 31 బంధుదర్శనము, చంబల మనస్సు, ఇష్టమిత్రగోష్ఠి, మనోవైకల్యము. భరణి- ఈప్సిత కార్యవిఘ్నము 31 బంధుదర్శనము, కఠిన సంభాషణ. 1 ఇష్టమిత్రగోష్ఠి, చపలత్వము. కృత్తిక- రాజకీయ వ్యవహార భీతి. 28 ఇష్టమిత్రగోష్ఠి, అరణ్యవస్తు ప్రాప్తి 1 బంధుదర్శనము, దూరవార్తాశ్రవణము. ఇష్టమిత్రగోష్ఠి, స్త్రీవిరోధ.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు,

రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వంతో అంతమవుతుంది. సంతోషము శ్రేయస్సు ఒనగూడుతుంది. లాభము ఇనుమడించియుంటుంది. కాని కలహము, స్థాన చలనము, కుటుంబపీడ సంప్రాప్తమవుతవి. 28 వరకు సంతోషము 28 నుంచి ఐశ్వర్యము. 28, 29, 30 తేదీలు మంచివి. రోహిణి- ధన విషయమై ప్రయత్నము. 28 బంధుదర్శనము,ధనవిషయమై ప్రయత్నం.ఇష్టమిత్రగోష్ఠి,ఘనకార్య ప్రయత్నము. 1బంధుదర్శనము, మృదుమధుర పదార్థ భక్షణము. 2 ఇష్టమిత్రగోష్ఠి, ప్రియపుష్పధారణ.మృగశిర- కాటుకాది చిత్రవిచిత్రమలలందు ఆసక్తి. 28 బంధుదర్శనము, ధన వ్యవహారములలో ఆలోచన. 29 ఇష్టమిత్రగోష్ఠి, అన్నవస్త్రలాభాప్తి. 2 బంధుదర్శనము, శుభవార్తలను వినుట. ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము.

మిథునం:

మృగశిర 3, 4 పాదములు,

ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈవారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము. కాని కలహము, హాని, నిర్బంధ పరిస్థితి, దుఃఖము, ద్విగుణీకృత వ్యయము సంప్రాప్తమవుతవి, 28 వరకు అపమానము 28 నుంచి సంతోషము, 29, 30, 31, 1 తేదీలు మంచివి. ఆర్ద్ర- ఆకస్మిక రాజసన్మానము. 29 బంధుదర్శనము, ధనలాభము. ఇష్టమిత్రగోష్ఠి, సాహసకార్యాచరణము. 2బంధుదర్శనము, ధనలాభము. పునర్వసు- సంగీత సాహిత్యాది కళలయందు అభిరుచి. 29 బంధుదర్శనము, ధనలాభము. 30 ఇష్టమిత్రగోష్ఠి, స్వకార్యానుకూల్యము. 31 ఇష్టమిత్రగోష్ఠి, స్వేచ్ఛావిహారము.

కర్కాటకం:

పునర్వసు 4వ పాదము,

పుష్యమి, ఆశ్లేష.

ఈ వారము ఆరోగ్యముతో ప్రారంభమైలాభంతో అంతమవుతుంది. ఆరోగ్యము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని అనారోగ్యము, వెన్నంటియుంటుంది. దండుగలు, ఖేదము, కలహము, హాని సంప్రాప్తమవుతవు. 28 వరకు స్త్రీలాభము, 28 నుంచి అపమానము. 1, 2, 3 తేదీలు మంచివి. పుష్యమి- నూతన కార్య నిర్మాణము. 30 బంధుదర్శనము, అధిక వ్యయము. ఇష్టమిత్రగోష్ఠి, శుచియైన వస్త్రధారణ. 3 బంధుదర్శనము, ధన లాభము. ఆశ్లేష- ప్రయత్నముతో కార్యసాధనము. 30 బంధుదర్శనము, వ్యర్థముగా తిరుగుట 31 ఇష్టమిత్రగోష్ఠి, వృథాశ్రమ.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈవారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. కార్యములు జయప్రదముగా నెరవేరుతవి. కాని దుఃఖము, ద్విగుణీకృత భీతి, సంతాపము సంప్రాప్తమవుతవి. 28వరకు భీతి 28 నుంచి స్త్రీలాభము. 28, 3 తేదీలు మంచివి. మఘ- శంకరులైన మిత్రులవల్ల మోసము. 31 బంధుదర్శనము, శరీరశ్రమ. ఇష్టమిత్రగోష్ఠి, మందబుద్ధి. పుబ్బ- కించిద్ధనలాభము. 31 బంధుదర్శనము, ప్రయాణ తొందర ఇష్టమిత్రగోష్ఠి, శరీరపీడ. ఉత్తర- యత్నీకృత కార్యాలస్యము. 28 ఇష్టమిత్రగోష్ఠి, శౌర్యము. 1. బంధుదర్శనము, సత్కీర్తిలాభము. ఇష్టమిత్రగోష్ఠి, ఇతరులవలన శ్రమ.

కన్య:

ఉత్తర 2, 3, 4, పాదములు

హస్త, చిత్త 1, 2 పాదములు.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది సంపత్ప్రదమైన కాలము. సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. శత్రువులు నశించిపోతారు. కార్యజయం ఒనగూడుతుంది. కాని హాని, దరిద్రదశ, పీడ సంప్రాప్తమవుతవి. 28 వరకు క్లేశము 28 నుంచి భీతి. 29, 30 తేదీలు మంచివి. హస్త - రాజకీయ వ్యవహారాటంకము. 28 బంధుదర్శనము ధననిక్కచ్చి. ఇష్టమిత్రగోష్ఠి ధన వ్యయము. 1 బంధుదర్శనము నీటికి సంబంధించిన వస్తులాభము. 2ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము. చిత్త-మిత్రజన వశ కార్యానుకూల్యము. 28 బంధుదర్శనము రాజవార్తా ప్రసంగములు. 29 ఇష్టమిత్రగోష్ఠి కార్యాటంకము. 2 బంధుదర్శనము జ్యోతిష విద్యా ప్రసంగము. ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసము.

తుల:

చిత్త 3, 4 పాదములు, స్వాతి,

విశాఖ 1, 2, 3 పాదములు.

ఈవారము సుఖముతో ప్రారంభమై ఆరోగ్యముతో అంతమవుతుంది. కార్యవిఘ్నములు, ధననాశము ఇనుమడించిన క్లేశము, ఇనుమడించిన అనారోగ్యము, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. ఇట్లున్నా లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. 31, 1, 2 తేదీలు మంచివి. స్వాతి - నష్టధన ప్రాప్తి. 29 బంధుదర్శనము సుఖభోజనము. ఇష్టమిత్రగోష్ఠి కామచింత. 2 బంధుదర్శనము ధనలాభము. విశాఖ- యత్నీకృత కార్యసాధనము. 29బంధుదర్శనము రాజజన సల్లాపము. 30 ఇష్టమిత్రగోష్ఠి మధుర పదార్థభక్షణ. 3 ఇష్టమిత్రగోష్ఠి క్రీడావిలాసము.

వృశ్చికం:

విశాఖ 4వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ.

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. సంపద అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని విరోధము, ఆపద, అనారోగ్యము, హాని, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి 28 వరకు సుఖము 28నుంచి క్లేశము. 3 వ తేదీ మంచిది. అనూరాధ- స్వాధికారాభివృద్ధి. 30 బంధుదర్శనము అన్యకులజులతో పరిచయము. ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము. 3 బంధుదర్శనము ధనలాభము. జ్యేష్ఠ-మిత్రజన సల్లాపము. 30 బంధుదర్శనము అమితాహార భక్షణము. 31 ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ

1 పాదము.

ఈవారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. శత్రువులు నశించిపోతారు. లాభము ఎడతెగకుండా ఉంటుంది. కాని వ్యసనము, భీత, హాని, సంతాపము సంప్రాప్తమవుతవి. 28 వరకు శుభము 28నుంచి ఇనుమడించిన సుఖము. మూల - ఆకస్మిక ధనవ్యయము. 31 బంధుదర్శనము పుణ్యకార్యాదరణ. ఇష్టమిత్రగోష్ఠి అతినిద్ర. పూర్వాషాఢ- ఆత్మబంధు వైషమ్యము 31 బంధుదర్శనము భోజనమువల్ల నీరసము. 1 ఇష్టమిత్రగోష్ఠి విచిత్రవస్తు సందర్శనము, ఉత్తరాషాఢ- ప్రాణమిత్ర వైషమ్యము. 28 ఇష్టమిత్రగోష్ఠి చింతవార్తలను వినుట. 1 బంధుదర్శనము సంఘములో గౌరవము. ఇష్టమిత్రగోష్ఠి, మందవ్యవహారములు.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు

శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు

ఈవారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. ఆభరణప్రాప్తి యుండగలదు. కాని అపరాధము, ఆపద, కలహము, చిత్తచాంచల్యము, త్రిప్పట సంప్రాప్తమవుతవి. 28 వరకు సౌఖ్యము 28 నుంచి శుభము. 29 వ తేదీ మంచిది. శ్రవణం- క్రయవిక్రయ మూలక ధనలాభము. 28 బంధుదర్శనము ధనప్రాప్తి. ఇష్టమిత్రగోష్ఠి కార్యవికలత. 1 బంధుదర్శనము దేవతాభక్తి 2ఇష్టమిత్రగోష్ఠి నిర్మలమనస్సు. ధనిష్ఠ- రాజకీయవ్యవహారజయము. 28 బంధుదర్శనము ధనలభ్ధి. 29 ఇష్టమిత్రగోష్ఠి తొందరపనులు. 2 బంధుదర్శనము లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట. ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ సల్లాపము.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం,

పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు.

ఈవారం వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. కాని దరిద్రదశ, లోకులదృష్టిలో తేలికతనము, శోకము, ఇనుమడించిన భీతి, దుఃఖము సంప్రాప్తమవుతవి. 28 వరకు అదృష్టము 28 నుంచి సౌఖ్యము. 29, 30, 31 తేదీలు మంచివి. శతభిషం- రాజకీయ వ్యవహార జయము. 29బంధుదర్శనము, ధనలాభము. ఇష్టమిత్రగోష్ఠి, ఉష్ణము లేక జ్వరపీడ. 2 బంధుదర్శనము కాట్యదర్శనము. పూర్వాభాద్ర- మిత్రజన సహాయము. 29 బంధుదర్శనము, ధనలాభము. 30 ఇష్టమిత్రగోష్ఠి వినోదక్రీడాసక్తి.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పాదము,

ఉత్తరాభాద్ర, రేవతి.

ఈవారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. లాభము ఇనుమడించియుంటుంది. సంపద అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని క్లేశము, వైకల్యము సంప్రాప్తమవుతవి. 28 వరకు ఆరోగ్యము 28 నుంచి అదృష్టము. 31, 1, 2 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర - సంగీత సాహిత్య సరసల్లాపములయందు ఆసక్తి. 30 బంధుదర్శనము ఆప్తియవార్తా శ్రవణము ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము. 3 బంధుదర్శనము మానసోల్లాసము. రేవతి- స్వప్రజ్ఞా కార్యాలోచనము. 30 బంధుదర్శనము తొందర మాటలు. 31 ఇష్టమిత్రగోష్ఠి అవసర ప్రసంగములు.

ఆంధ్రలో పారిశ్రామికాభివృద్ధి

శ్రీ టి. సూర్యనారాయణరావు

దేశంలో మన ఆంధ్రప్రదేశ్‌కు ఒక ప్రత్యేక స్థానమున్నది. జనాభాలో నేమి, వైశాల్యంలో నేమి మొదటి ఐదురాష్ట్రాల్లో మనది ఒకటి. భూసంపద, అడవులు, నదీజలాలు, ఖనిజాలు మొదలైన వాటిలో మనకే లోటూలేదు. వ్యవసాయ రీత్యా అవకాశాల్లోనేగాక ఆదాయంలోగూడ మనం దేశరాష్ట్రాల్లో ముందు వరుసలో వున్నాము. కాని పరిశ్రమల్లోను, విద్యుచ్ఛక్తిలోను, ఖనిజ ఆటవీ సంపద నుపయోగించుకోడంలోను మనం అంతగా ముందంజ వేయలేదు. ఈ విషయాల్లో త్వరితంగా అభివృద్ధి చూపించవలసిన అవసరం చాలావుంది. అట్లా ముందుకు పోయినప్పుడే మన వ్యవసాయానికి పట్టు జిక్కి, ఉద్యోగావకాశాలు విశాలమై సర్వత్రా ఐశ్వర్యం నెలకొంటుంది. అపుడే గరపదేండ్లుగా మనం కొనసాగిస్తున్న ప్రణాళికలయొక్క అంతర్యం ప్రజలకు బోధపడుతుంది.

పరిశ్రమల అభివృద్ధిని పరికిలించేముందు ఈ విషయంలో మనకున్న అవకాశాలను కొంచెం మాచుకుందాం.

వ్యాపారపు పంటలయిన పొగాకు చెఱకు, వేరుసెనగ, ప్రత్తి, ఆముదాలు మొదలైన వాటిలో మన సంపద ఏ ఇతర రాష్ట్రానికీ తీసిపోదు. నిజామాబాద్, గుంటూరు, కృష్ణా గోదావరి డెల్టాలు, విశాఖపట్నం ఇటువంటి ప్రాంతాలు మన వ్యవసాయ సంపదకు పుట్టినిళ్ళు.

ఇక ఖనిజాలను తీసుకొండి బొగ్గు ముడిఇనుము, మాంగనీసు, ఆస్‌బెస్టాస్ నున్నపురాయి వంటి పలురకాల ఖనిజాలు మనకు పెండుగావున్నాయి. కాని ఇంకా నూటికి 60 వంతులు మన భూసంపద సర్వే చేయబడలేదు. నిరుడే కొన్ని జిల్లాలలో భూగర్భశాస్త్రజ్ఞులు జియోలాజికల్ సర్వే చేయకారంభించారు. ఈ సర్వేలన్ని పూర్తిఅయి ఆ సంపద నుపయోగించుకోగలిగినాడు మనకే విషయంలోను లోటుండదనేది నిర్వివాదాంశం. నిజాగరేణి ప్రాంతం బొగ్గుకు నెల్లూరు ప్రాంతం మైకాకు శ్రీకాకుళం మాంగనీసుకు నిజామాబాద్ చక్కెరకు విశాఖ నౌకా నిర్మాణానికి ఇలా ఒక్కొక్కప్రాంతం ఒక్కొక్క పరిశ్రమకు ఇప్పటికీ ప్రసిద్ధిగాంచివున్నాయి.

ఇలాగే అటవీసంపద పాలకొండలు పాపికొండలు, మన్యం, నల్లమల, తిరుమలలాంటి సువిశాలమైన అడవుల లోంచి ఎన్ని రకాలయిన పరిశ్రమలను అభివృద్ధి పర్చుకోవచ్చునో చెప్పలేము. ఒక్క అరకులోయే మనకు రత్నగర్భలాంటిది. సువాసన ద్రవ్యాలు, మందులక్కావలసిన మూలికలు, టేకు మొదలగునవి బహువిస్తారంగా లభిస్తాయక్కడ. ఇవికాక మల్బరీ, కాఫీతోటలను వేసి ఎకరాల మేరకు పెనుకోవచ్చు నీలోయలో.

మరి నదుల్లోనో? కృష్ణ, గోదావరి, పెన్న, తుంగభద్ర, మంజీర, ప్రాణహిత మొదలగునవి పెద్ద చిన్న నదులు ఏ 30 కి పైగానో వున్నాయి. ఈ అపారమైన జలశక్తిని పరిశ్రమలకు, వ్యవసాయానికి ఇంకా నిత్యజీవితానికి నిండుగా వుపయోగించుకోడంలేదు. అందుచేత మన నదీజలాలు కొంతవరకు వృధాగా పోతున్నాయనే చెప్పాలి.

వీటితోబాటు కోస్తా ప్రాంతంగూడ ఇలాసేవున్నది. 600 మైళ్ళ పొడవు సముద్ర ప్రాంతంవుండి ఎన్నో రేవుల నభివృద్ధి చేసుకునేందుకు, తద్వారా వ్యాపారాన్ని ముందుకు తీసుకుపోయేందుకు అవకాశం వుంది.

మన సంపదభివృద్ధికి మానవశక్తి సామర్థ్యాలు నిజమైన కీలకాలు. సరియైన చదువు, బ్యాంకులు, శాస్త్రవిజ్ఞానము, ప్రభుత్వంలో పారిశ్రామికుల్లో వుత్సాహం సరికొత్తదృక్పథం- ఇవన్నీ నిత్యావసరాలు. ఈ విషయములోగూడ నిజానికి మన కడ్డంకులు లేవు. కాని మన అవకాశాలను సార్థకపర్చుకునేందుకు కృషి చాలినంత లేదనే చెప్పాలి.

మన ప్రాంతంలోవున్న మిల్లులు, కార్ఖానాలు చాలవరకు వ్యవసాయం మీద ఆధారపడినవే- ధాన్యం మరలు, నూనెమరలు మొదలైనవి. పొగాకు పరిశ్రమ చాల విస్తృతమైనదేగాని అదంతా అసలైన పరిశ్రమ అనడానికి వీల్లేదు. పోగా పెద్ద పరిశ్రమల్లో జమపేనుకోదగ్గవి చక్కెర, సిమెంటు' బొగ్గు, కాగితం. వస్త్రపరిశ్రమ, నౌకా నిర్మాణం, నూనెశుద్ధి, పారిశ్రామిక పనిముట్లు తయ్యారి ఇవి.

అన్ని పరిశ్రమల్లోను దాదాపు రు. 10 కోట్ల పెట్టుబడి అయివున్నది. దీనిలో కార్మికులవంతు పంచదార పరిశ్రమలోనే వున్నది. ఇప్పుడున్న 12 ఫ్యాక్టరీలేగాక మరి ఏడెనిమిది కోఆపరేటివ్ మిల్లులు రానున్నాయి. ఈ సహకార సంస్థల అభివృద్ధిని క్రమరీతిని నడిపించేందుకు ఒక కమిటీగూడ ఇటీవలే ఏర్పడింది. పంచదార పరిశ్రమకు తలమానికమైనది నిజామాబాదు జిల్లా. ఈ ప్రాంతం ఒక చక్కెరకేగాక దీనికి సంబంధించిన ఇతర పరిశ్రమలకుగూడ గొప్పకేంద్రంకాగలదు. పవర్ ఆల్కహాల్, స్పిరిట్ కొన్ని మందులుగూడా తయారు చేయవచ్చునిక్కడ. పంచదార ఉత్పత్తిని మిగతా వస్తూత్పత్తిని కొన్ని రెట్లు ఎక్కువ చేయగలం. పుష్కలమైన ఉత్పత్తికి తగినట్లుగా ధరలు తగ్గించి పంచదారను ఇతరదేశాల కెగుమతి చేసుకోవాలి.

ఈ రీతినే సిమెంటు విషయంలోగూడ. ఇప్పుడున్న ఐదారు ఫ్యాక్టరీలు మన ప్రాజెక్టులకు ఇతర కట్టడాలకు చాలవు. సిమెంటు సరఫరాలో జాప్యం జరిగితే ప్రణాళికలు ముందుకు నడువవు. అంచేత ఈ పరిశ్రమను పటిష్టం చేయవలసిన అవసరం వున్నది.

ఆంధ్రప్రాంతం వస్త్ర పరిశ్రమలో వెనుకబడివున్నదన్నదినే చెప్పాలి. దాదాపు 20 మిల్లులుండికూడా అహ్మదాబాద్, మద్రాసు, కోయంబత్తూర్లతో సరిపోల్చదగిన పట్టణము మనకు లేదు. హైదరాబాదు, చీరాల, తిరుపతి మొదలైన పట్టణాలను వస్త్ర పరిశ్రమలో ఉచ్చస్థాయికి తీసుకురావాలి.

బొగ్గు శ్రీకారంగా తీసుకుని మన ఖమ్మం ప్రాంతం సర్వాంగ సమృద్ధమైన పారిశ్రామిక కేంద్రంగా తయారయ్యే అవకాశాలున్నాయి. లో టెంపరేచర్ కార్బొనైజేషన్, ఎరువులు, డీజిల్ ఆయిల్, పవర్ ఆల్కహాల్, ఇంకా రంగులను పనికివచ్చే రసాయనిక పదార్థాలు, ఇక్కడ తయారు చేయవచ్చును. ఈ సందర్భంలో హైదరాబాదులోని కేంద్ర పరిశోధక సంస్థవారు పేసిన పథకాలను అమలు పర్చాలి.

వివిధ పరిశ్రమలకు మన విశాఖ ఆంధ్రప్రదేశ్‌లో పేరుపొందింది- నౌకా నిర్మాణం, నూనె కర్మాగారం మొదలగునవి వున్నాయి. ఇక్కడ మెరైన్ డీజిల్ ఇంజిన్ ఫ్యాక్టరీ, నౌకా నిర్మాణానికి అనుబంధముగా వుండే పరిశ్రమలు మొదలైనవి స్థాపించవచ్చును. ముఖ్యంగా కేంద్రం తలపెట్టే పరిశ్రమలకిది చాల సౌకర్యమైన స్థలం.

ఇక కాగితపు పరిశ్రమ. కాలుగు కోట్ల రూపాయల పెట్టుబడితో మన ప్రాంతంలో రెండే రెండు కాగితపు ఫ్యాక్టరీలున్నాయి. రాజమండ్రిలో ఇప్పుడు సాలీనా 10 టన్నుల ఉత్పత్తినుంచి 60-70 టన్నుల వరకు పెంచజాస్తున్నారు. న్యూస్‌ప్రింట్ తయ్యారీ, ఇంకా సిర్పూరు ఆ అడవులలోని సంపద నుపయోగించుకోడానికి ప్రభుత్వ పథకాలు ఆచరణలోకి రావాలి.

ప్రదేశ్ పారిశ్రామికంగా వెనుకబడివున్నదనీ దాన్ని మద్రాస్,బీహార్, బెంగాల్ రాష్ట్రాలవలె ముందుకు తీసుకుపోవాలనీ ప్రభుత్వానికి గట్టి కోరికవున్నది. రెండవ ప్రణాళికలో రు. 10 కోట్లు, మూడవ ప్లానులో దాదాపు 20 కోట్లు పరిశ్రమలపద్దులో వున్నది. కాని కేంద్రం సహాయం పూర్తిగా లేనందువల్లను ఇక్కడ పారిశ్రామిక వాతావరణం సరిగా లేనందువల్లను రెండవ ప్రణాళిక మొత్తాలు పూర్తిగా వినియోగం కాలేదు. ఇక మూడవ ప్రణాళికా లక్ష్యాలే మాత్రం సఫలం కాగలవో చూడాలి.

గత మార్చిలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు పరిశ్రమల పట్ల ప్రభుత్వ విధానాన్ని గూర్చి ఒక ప్రకటన చేశారు. అందులో ముఖ్యముగా చెప్పవలసినవి రాష్ట్ర ప్రభుత్వం మూడు కార్పొరేషన్లను ఏర్పరిచింది. 1. పెద్ద పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్, 2. చిన్నతరహా పరిశ్రమల సంస్థ, 3. ఖనిజాల అభివృద్ధిసంస్థ, ఆయా తరగతుల పరిశ్రమలకు యీ సంస్థలు ఇతోధికంగా సహాయం చేస్తాయని ఆశించవచ్చు.

ప్రభుత్వ విధానంలో రెండవ హంశం జిల్లాకొకటి చొప్పున అన్ని జిల్లాల్లోను పారిశ్రామిక వాడల నేర్పరచడం. సనత్‌నగర్, విజయవాడ, వరంగల్‌లలో వున్నటువంటి వాడలు రాష్ట్రం అంతటా ప్రాకాలి. ఇదిగాక సహాయ పారిశ్రామిక వాడలనుగూడ ఏర్పరుస్తారు. ఈ సహాయవాడలలో పారిశ్రామికులు స్థలాలు తీసుకొని అభివృద్ధి పర్చుకునేందుకు అన్ని సహాయాలు పొందుతారు. ఇప్పటికప్పుడే పట్టంచెరు, మెదక్, అనంతపురం, గుంటూరు, తణుకు మొదలగు చోట్ల సహాయవాడ లేర్పడుతున్నాయి.

ప్రభుత్వమే 2000 ఎకరాల భూమినికొని వాటిని పరిశ్రమదారులకు సరసమైన ధరలకిస్తుంది. అమ్మకం పన్ను, విద్యుత్తు సరఫరా, రేట్లు, నీటి వసతిలాంటి విషయాల్లో ప్రభుత్వం పరిశ్రమలకు సహాయం చేయాలని సంకల్పం. ఈ మధ్యనే క్రొత్తగా ఏర్పడిన పరిశ్రమలకు విద్యుత్తును తగ్గు ధరలకు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించి విద్యుచ్ఛక్తిని విస్తారంగా ఉత్పత్తిచేసి అన్ని పరిశ్రమలకు సరసమైన ధరలకు సప్లయిచేస్తే యెంతో ప్రోత్సాహకరంగా వుంటుంది.

సోషలిస్టు సమాజనిర్మాణం ఒక పెద్ద బాధ్యతగా స్వీకరించాం మనం. పరిశ్రమల పరిశ్రమలువర్ధిల్లి, ప్రజలయొక్క ఆదాయం అస్థిపాస్తులు పెరిగితేతప్ప సోషలిజంవైపు ఒక్క అడుగైనా ముందుకు వేసిన వాళ్ళంగాము.

ప్రతికూలముగా యీ మధ్య వెలువడుతున్న కొన్ని వార్తలు చాల వరకు ఆశాజనకంగా వున్నాయి.

రెండు హృదయాలు

"శ్రీరామానుజ"

'సరోజా! సరోజా! ఎక్కడే అబ్బ' అని పరుగెత్తుకుంటూ వచ్చింది పద్మ.

"ఏమిటే, రాలోపలికి," అని గదిలోంచి సమాధానం.

నీకు చెముడటే? ఎంతసేపైంది నిన్ను పిలిచి. అమ్మగారికి ఎప్పుడు ఆలోచనే. సరేగాని ఏంచేస్తున్నావ్ అనిఅడిగింది పద్మ.

ఏమిలేదు. ఎంతోచక ఈ ప్లాస్టిక్ పూలను అల్లుతున్నాను. సరోజ ముఖం వాడినట్లుగా ఉంది.

నీకొక విషయం మంచిది చెప్పాలనుకుంటున్నాను. అంది పద్మ.

ఏమిటది.

మన మోహన్ ఉన్నాడు చూశావ్. అతను ప్రొద్దున రిక్షాలో పోతూండగా చూశాను.

"అయితే" అంది నిట్టూర్చి సరోజ.

అదేమిటే? యింత కష్టపడి తుదుకు రిక్షా తీసికొని నీ చెవున విషయం వేద్దామనివస్తే, అని ఆశ్చర్యపోయింది పద్మ.

అవును అతనికి నాకేమిటి సంబంధం. నన్ను ఎందుకు కలుపుతున్నావ్. అంది మనసులోని వరిశాపాన్ని అణుస్తూ. నీకన్న ముందుగానే ప్రొద్దున దీపక్‌మహాల్ దగ్గర రిక్షాలో పోతూండగా చూశాను.

"మరి నిన్ను మందలించలేదా? ఎంత కృతఘ్నుడు" అంది పద్మ సరోజకు ఓటువేస్తున్నట్లుగా!

"ఇదంతా నా వ్రాత" రిక్షా దిగగానే నవ్వుతూ పల్కరించాను. కాని అతనిలో ఆ నవ్వులో ఆసలు కళ లేదు. ఆ ప్రేమ, ఆప్యాయత లేదు. ఏది చూసి చూడకుండా అదోవిధంగా ముఖంపెట్టి నన్ను పల్కరించకుండా వెళ్లిపోయాడు. బజార్లో నేనేమని పిలవను, అని కథ చెప్పినట్లుగా చెప్పింది సరోజ.

"అందుకని ఏడ్చుకుంటూ తిరిగొచ్చావన్నమాట" నువ్వై సరిపోయింది కాని నేనైతేనా లాగి చెంపమీద స్మృతి కర్రేటట్లుగా వేసే దాన్ని.

"పద్మా అట్లా అనకు" మునస్సు దేముంది. అది చంచలం. ఆ నిష్కల్మష హృదయంమీద మలినము ఆవరించినట్లున్నది. బహుశా నేను కొన్నాళ్లు ఈ వియోగాన్ని భరించక తప్పదనుకుంటా, అని నిట్టూర్చింది సరోజ.

"సరూ" ఎంత దుర్మార్గుడే అతను. ఒకప్పుడు నీకోసం ఎంత తపించేవాడో నీకేం తెలుసు? ఎక్కడ నేను అగుపడినా కాకు ఆ ప్రక్క ఈ ప్రక్కదేనికో వెతికేవాడు. మాదిరిగా ఆశగా చూశేవాడు. అంతటితో సంతృప్తిలేక నన్ను కూడా అడిగేవాడు "సరోజ రాలేదా అని"

"పద్మా! ఆపు! నాపై ఏదో అనుమానం కల్గిందికామోసు" అంది సరోజ.

అయితా నీపిచ్చికాని ప్రేయసి ప్రియులమధ్య అనుమానాలేమిటి? చూడు సరూ నేను ఒక మాట చెప్తాను వింటావా?

"ఏమిటది?",

"నువ్వు అతన్ని మర్చిపో" అని నువ్వును ఆపుకుంటూ ఏడిపించాలని అంది పద్మ.

"పద్మా నువ్వేనా అనేది. నన్ను ఏడ్పించాలనా లేక పరీక్షించాలనా?

"కాదు నువ్వు బాధపడుతూంటే నేను సహించలేను. నువ్వా చదువుకున్నదానవు. మంచివాడ్ని ఎన్నుకొని సుఖపడతావని ఆశిస్తున్నాను. అందుకే అతన్ని మర్చిపో. ఎందుకు అటువంటి చంచల మనస్కులు నీకు. ఈ మధ్య అతన్ని చూస్తుంటే ఎట్లనో అగుపడుతాడు. దిక్కులు చూసుకుంటూ మాట్లాడుతున్నాడు. అందువలన."

"అందువలన? ఆపు. మోహన్ కోసం ఏదైనా చేస్తాను. ఒక్కసారి మన నిశ్చిన తరువాత పొదులుతో మంటావా? పద్మా విను. నాకిల్లి దండ్రులు పద్దన్నా సరే. అతన్నే ఒప్పించి తీరుతాను. మా జీవితాలు ఎప్పుడో ముడిపడ్డాయి. అంది అశ్రుకణాలు ఒలికిస్తూ సరోజ.

"సరూ" నీమనస్సు నొప్పించాను. నువ్వు ఏంమంటావ్ అని అట్లా మాట్లాడాను కాని. చూడు సరూ జాగ్రత్త మళ్ళీ నీకు మోహన్‌ను అప్పగించే బాధ్యతనాది. ఇక సరేనా. మరి ఒకసారి ఆ నవ్వు నవ్వు. చాలాశాశ్వతంది ఆ ముఖం చూడక. అంది సరోజను కల్వించబటానికి.

"మరిసేవేళ్లొస్తా" అంటూ పద్మ పోబోతూ. "అన్నట్లు మరచాను. మరి నాకేమిటి బహుమానం"

"ఏం కావాలి?

"ఏమిటి? యింత కష్టపడి దుదుకు ఖర్చులుపెట్ట నీమనోహరుడ్ని రప్పించుకో వస్తుంటే ఏం కావాలా, బాగుంది నీస్నేహం. ఆ గులాబి రేకులవంటి కపోల భాగాలను.....

"పోతే! నీ సంగతి వచ్చినప్పుడు నేను అడుగుతాను. నువ్వేం యిస్తావో నేను చూస్తాగా"?

"ఓ! యింతకన్న గొప్పదే ఉంటుంది కాని తక్కువది మాత్రం ఉండదు అని ఖచ్చితంగా చెప్పగలను" అంటూ పద్మ వెళ్ళిపోయింది

... ...

పద్మ, సరోజ యిద్దరూ క్లాస్ మెట్సు. కాలేజీలోబి.ఏ.చదువుతున్నారు. అందరిమాదిరికాకుండా వీరిద్దరిలో మంచి ఐక్యత సభ్యత కల్గినయి. ఒకరి హృదయం ఒకరు విప్పిచెప్పుకుంటారు. పద్మలో మాటల చాతుర్యం ఉంది. మాటల్లో ఎంతవాడినయినా లొంగదీయగలదు. కాని సరోజ అట్లాకాదు. మంచి పాటకారి. ఆ పాటలో మాధుర్యం అత్యంత మధురం అని చెప్పవచ్చు.

మోహన్‌రావు మంచి ఆర్టిస్టు. పెద్దగా చదవకపోయినా, ఆర్టులో మంచి నేర్పు ఉంది. కళను కళ ఆకర్షిస్తుందని అంటారు. అట్లాగే అనుకోకుండా సరోజ మోహన్‌లు ఒకవాడు కలుసుకోవటం తటస్థించింది. ఇద్దరు సినిమాధి యేటర్ దగ్గర కలుసుకున్నారు. ఆవాడు "వారంగ్" అన్న క్రొత్త పిక్చరు అడుతున్నది. హాలు దగ్గర విపరీతమైన జనం బారుగా "క్యూ"లో నిలబడ్డారు. అన్ని బుకింగ్‌ల దగ్గర "ఫుల్"గా ఉంది. ఇక లాభంలేదు. పరిశోధులవరకు రాకూడదని అనుకున్నాడు. ఇంతలో ఎక్కడినుంచో రిక్షావచ్చి ఆగింది. దాంట్లోంచి సన్నగా, తేలక యవ్వనంలో ఉన్న ఒక బాలిక కాలేజీ పిల్లవేషంలో రెండు జడలూ ముందుకు వ్రేలాడుతుండగా క్రిందకు దిగింది. ఆ అమ్మాయి యెవరో కాదు-"సరోజే" రిక్షావాడికి పైసలు యిచ్చింది. బుకింగ్ ఆఫీస్‌కు పోబోతున్నది. మోహన్‌రావుకు ఘటుక్కున ఆలోచన తట్టింది. వెంటనే సరోజను వెంబడించాడు.

"క్షమిస్తారా" మీరు టిక్కట్ తీసికుంటూ వున్నట్లుంది. దయచేసి నాకుకూడా ఒకటి తీసికొస్తారా, అని మోహన్ జాలిగా రూపాయలు యిస్

శ్రీనాథభారతము

శృంగారనైషధము (4)

2. భావము సలక్షించుట: భావముసలక్షించుటయనగా మూలకారుని యభిప్రాయమును సుజ్ఞుతించి అని చెప్పవలసి యుండును.

కొన్నిచోటుల మూలకారుని యాశయము స్పష్టముగా లేనప్పుడు శ్రీనాథుఁడు దానిని తక్కుగా సుసలక్షించి స్పష్టపఱచినాఁడు.

శ్లో॥ "విధిం వధూస్పష్టి ముపేక్ష్యమేవ తద్యానయోగ్యోనలశేఖరోఽయం
త్వన్నామమర్మజ్ఞ ఇవ కర్ణపేశా మయాస్య సంక్రీడతి చక్రి చక్రే" (3-49)

అను దానిని

తే॥ అడిగి కొక్కాఁడు కమలానను తేరికి వారువంబునై
నడచుచు మర్వెలో నిషధనాథున కెవ్వతెయొక్క భార్యయ
మ్మొడవని చక్రఘోషమున నించుక ఱంచుకఁగాని యంత యే
ర్పడ వినవైతి నీవనుచుఁ బల్కిన చందమునోఁ దెమానిసీ. (2-58)

అని తెలిగించి మూలమునకు వన్నె పెట్టినాఁడు. ఎట్లన మూలములో బ్రమ్మజలపలు యాన యుగ్యములుగానున్న ఱుతర హంసల కూఁతలలో నరిగా వినఁబడలేదని చెప్పినట్లుండఁగా శ్రీనాథుఁడు "చక్రఘోషమున" అనగా చక్రములధ్వనియని యుంటయొక అర్థమునుగూడ స్ఫురింపఁజేసి మూలమునకు వన్నె పెట్టినాఁడు. అనేక హంసలు యానమును వహించి యున్నట్లు చెప్పుటకన్న తాకొక్కతయే లాఁచున్నట్లుచెప్పుట యుక్తమను దమక భువనయుక్తగదా!

3. రసపోషణ: మూలములోని

శ్లో॥ "పృథుర్పయస్తీ సుభగే పదం త్వాం మరుల్లల త్పల్లవ పాణికాన్తైః
తోతవ్య ప్రతిషేధదీయం కపోతహుంకారగిరా వదాఖీ" (3_14)

అను మూలములోని "కపోతహుంకారము"ను వన్నపియ కఁడ తనకిష్టమగు రీతి రసమును పోషించినాఁడు.

శ్లో॥ "రణశంకూద్ధర దుస్సహంబుజిన....." ఇత్యాది పద్య భాగమునకు మాతృకలో (2-52)

శ్లో॥ "ఉరోయదు ప్యాజని సంయుగేషు కణ్డూలభావం భజతాధుసేన
పీతోద్గుణాశేన దిగావగాలీ కూలంకషత్వ స్వవనం తదీయమ్" (3-39)

ఇట్లు మూలమున దిక్కులు నదులుగాను యశస్సు వాని యొడ్డనొరసి కొనుచున్నట్లును వర్ణితము కాఁగానిందు యశస్సే ప్రవాహమగన దానిగట్లు దిగ్గజ గండస్థల కుంభ స్థలములుగాను వర్ణింపఁబడినవి.

4. ఔచిత్య పోషణ: ఔచిత్యమును పోషించుటై మూలమును మార్చుట కలదు.

శ్లో॥ "సురార్థేలా దనపేక్ష్య కూర్మం స్వర్వాపినీ వారి కణాక్షిణీ:
కపిశాయతాక్షం స్మరశేఖరాలే పతైర్నృ పంచామరబద్ధ సఖ్యం" (3_22)

అను దానికి తెలుగున సేత:

తే॥ శాపజాలలబుద్ధి యాకాశసింధు సలిలములదోఁగి మిగులంగఁజల్లసైన
పాయతోక కుయగరుచ్చామరముల వీకునతనికి వైశాఖ వేళలందు. (2_51)

మూలములోని స్మరశేఖరాలే అనుదానికి బదులుగా "వైశాఖ వేళలుదు" అని మార్చుటలోని యౌచిత్యమును రసజ్ఞులు గ్రహింపఁగలరు.

ఔచిత్య పోషణకై విరోధమును బరిహరించుట: నలోద్యానమున విహరించు హంసను వర్ణించుపట్టున మూలములో

శ్లో॥ "అధోవలంబ్యక్షిణ మేకపాదికాం। తదా నిదద్రా పుపవల్లవం ఖగః
సమర్థ్యగావర్జిత కంధరః శిరః విధాయ పక్షిణ రతిక్లమాలసః (1-121)

ఇందు "రతిక్లమాలసః" అని వర్ణించి పిదప హంస తన కుటుంబ స్థితిని తెల్పునెడ

శ్లో॥ "పదేక పుత్రాజనని జరాతురా పవ్రసూతి ర్వరటా తపస్వినీ..." (1_135)

ఇత్యాది శ్లోకములో "నవప్రసూతి ర్వరటా తపస్వినీ" అని చెప్పుట పత్నీ మనోస్థితిని విరోధించునని "రతిక్లమాలసః" అను విశేషణమును త్యజించినాఁడు.

5. అనౌచిత్యంబు పరిహరించుట: నలుని సౌందర్యాదికమును వర్ణించునెడ మూలకారుఁడు జగజ్జాతలైన త్రిమూర్తుల భార్యలు సైతము "నలుని గుణములను విని చాపల్యము వహించిరని మూఁచింపఁగా నవౌచిత్య శంక శ్రీనాథుఁడా శ్లోకముల నమవదించక వదలిశాఁడు"

6. క్రొత్త భావముల నతికించుట: మూలములోలేని క్రొత్త భావముల నతికించి రచనను రసవత్తరముగాఁ జేయును.

"ఇట్టుటి నీ తలంపు తెలుఁ గిట్టిదయా నిటమీఁద నెవ్వ డే
చోప్పున నుఁడుగో నిజము నుద్దియొలుంగమగాని యాగ్మలీ!
చెప్పెదిదేమి? చాతికలచిత్తము లంబు తరంగ లోలమల్
తప్పుకొ కాకనో కనుమ ధన్యునియోటులు దైవికంబుగన్" (2-67)

ఇందలి "చాతికల చిత్తము లంబుతరంగ లోలమల్" అను నుపమానము మూలములో లేనిది శ్రీనాథుఁడు కల్పించి రచనకు పారస్యము కల్గించినాఁడు. నై (3-70, 71, 72 73)

7. మూలమునకు వన్నె పెట్టుట: మూలములోని

శ్లో॥ "యా కురంగమద కుంకుమాంకితా నీలలోహితరుచా వధూకుచా
సప్రియోరసి తయోస్స్వయంభువో। రాదచార నఖకింకు కార్పణమ్"

అను దాని నమవదించిన విధము చూడుడు.

తే॥ కుకుంకుమం గురంగ మదకుంకుమ చర్చ వహించి నీలలో
హితరుచులై స్వయంభులయి యాహిత సౌఖ్యవిధాయులైన య
య్యతివపయోధరంబులకు వర్ధనిశా సమయంబున న్నమం
చిన ఖకింకు కార్పణమునేసె మహీపతి భక్తి యేర్పడన్.

ఇదియొక మధురోదాత్త భావనము. శ్రీనాథుని మంత్ర శాస్త్ర సంప్రదాయజ్ఞతకు నిదర్శనమై మూలమున కెంతయు మెఱుగు పెట్టుచున్నది. మూలమున వ్యంగ్యముగ స్ఫురించుదానిని శ్రీనాథుఁడు తన రచనలో విపులీకరించి రసవత్తర మొనర్చినాఁడు.

మూలమునఁ గుచములని సామాన్యముగా నిరూపించినదానిని "పయోధరము"లని మార్చి గంభీరత్వమును గూర్చిపెట్టి శివలింగ పాతివ్రత్యాకారము చేసినాఁడు. ప్రకరణోచితముగా నీప్సిత సౌఖ్య విధాయులను గావించినాఁడు. తతింకుక పుష్పార్పణము తలపెట్టిన వాఁడు గావున దాని నర్థ నిశాసమయమున నవఁగా లింగోద్భవకాలమునఁ జేయించినాఁడు. అర్ధరాత్ర సమయమునందు నీశ్వర లింగమునకుఁ గింశుక పుష్పములతో నర్చనసేయుట యనునది మంత్రశాస్త్ర సమ్మతమై శ్రీనాథుని మంత్రశాస్త్ర సంప్రదాయజ్ఞతను గాటుచున్నది. ఇట్లు మధుర శృంగారమును పోషించి తన "ఈశ్వరార్చన కళాశీలత్వము"ను వెల్లడించినాఁడు.

ఈ విధముగా మూలమునకు వన్నె పెట్టి తన ప్రబంధమును రసాఢ్య చిత్రబంధముగఁ దీర్చి దిద్దినాఁడు.

మూలమున భీమరాజు సరస్వతీదేవిని గావించిన స్తవముగొన్ని శ్లోకములలో వ్రాయఁబడినది. వానిని శ్రీనాథుఁడు దండకములోని కనువదించుట మిక్కిలి తగియున్నది. స్తోత్రాదికములందు దండకమును ప్రయోగించుట మన రచనా సంప్రదాయమున కెంతయుఁ దగియున్నది. ఇందుఁ బ్రయుక్తమైన దండకమున "రగ" గణమును వాఁడుట యొక విశేషము

ఆంధ్ర వాఙ్మయమున శృంగార నైషధమునకుఁగల స్థానము

సంస్కృతమునఁ బ్రబంధము కావ్యపామాన్య జాతియైనను నాంధ్రమున దానికిఁ బ్రత్యేకలక్షణములు విధింపఁబడినవి. అట్టి లక్షణములలో నష్టాదశ వర్ణనలు రసాలంకారశయ్యాదులకుఁ బ్రాధాన్యముగల విలక్షణమునకైతి-సాధారణముగా శృంగార రసమంగిగా గ్రహించి తక్కిన రసములు గౌణములుగా గ్రహించుట ముఖ్యమైన లక్షణములనవచ్చును. వర్ణనలకుఁగల ప్రాధాన్యము కథాక్షేపమునఁ గానఁబడదు. కళా పూర్ణోదయమువంటి యొండు రెండు ప్రబంధములిందు కథపాదము గావచ్చును.

శ్రీ పెండ్యాల లక్ష్మీనరసింహశాస్త్రి

ప్రబంధ రచనకు బీజములు నన్నయ భారతమునందే కలవు. వాని నన్నెచోడుని కుమార సంభవము ప్రబంధ లక్షణముల నెక్కువగాఁ బ్రకటించి ప్రబంధ రచనకు మార్గ దర్శకమైనది. ఎఱ్ఱా ప్రెగడ తన లక్ష్మీనృసింహ పురాణమున నా లక్షణముల స్ఫుటీకరించి ప్రబంధ పరమేశ్వరుఁడని బిరుదుకెక్కినాఁడు. వాని పైవానికంటె నెక్కువగాఁ ప్రబంధ లక్షణముల స్వీకరించి యొక విలక్షణమగు శైలిలో సర్వాంగీణ ప్రబంధములకెల్ల మార్గదర్శకమై యాంధ్ర ప్రబంధములందు విశిష్ట స్థానమునలంకరించిన గ్రంథ రాజము శృంగార నైషధము. ఇఁదలి ఱుతివృత్తము ప్రసిద్ధము. భారతమునుండి గ్రహింపఁబడినది. ఇందు వర్ణనలకుఁగల ప్రాధాన్యము కథా గమనమునఁ గానరాదు. మొత్తము పద్యములసంఖ్య 1857 కాఁగా నుమారు 900 పద్యములు వివిధ వర్ణనాత్మకములై యున్నవి. అనఁగా మూడింట రెండువంతులు వర్ణనాత్మక పద్యములే. ప్రబంధోచితమగు నష్టాదశ వర్ణనలలో నిరువైశ, ఋతు, వసంత, పుష్పోదయ వర్ణనలదక్కి తక్కినవన్నియుఁ గలవు. తటాకమును సముద్రములోఁబోల్చి వర్ణించుటను సముద్రవర్ణనమునఁ జేఁ బ్రవిష్టమైనది. ఇందలి పద్యములు రసపుంభరములై వివిధాలంకార శోభితములై యొప్పుచున్నవి. నాయికా నాయకుల పాత్ర లెంతయు సరసముగఁ బోషితములైట దుత్తమకావ్యగారవము సిద్ధించినది. కయ్యా సౌభాగ్యమున నీగ్రంథ మద్వితీయమై నెగడుచున్నది. ఇఁదలి శైలీ వర్ణనాపద్ధతులు, వక్రోక్తి పదబంధ చాతుర్యములు, రసాలంకార విశేషవాదులు తరువాతి ప్రబంధకవులకు మార్గదర్శకములై యాంధ్రవాఙ్మయమున శృంగార నైషధమున కొక విశిష్ట స్థానమును గూర్చిపెట్టినవి.

శ్రీనాథుని గద్యరచనా విధానము

"గద్యం కవీనాం నికషం వదంతి" అని యాలంకారికులందురు. శ్రీనాథుని గద్యరచన మత్యంత మనోజ్ఞమై భారత కవుల గద్యరచనమును దలపించుచుండును. అతఁడు సాధారణముగా గద్యము నుద్యానాదికముల వర్ణించు పట్టునను, కథాగమనమున నందును, భావముల ననుసంధించుట యందును ప్రయోగించుట కాననగును. ఆయా సందర్భముల ననుసరించి త్రివిధములగు గద్యములను శ్రీనాథుఁడు ప్రయోగించినాఁడు.

ఒకప్పుడు సమాస రహితములు ప్రసన్న గంభీరములునగు ముక్తకముల వెల్లివిరియించును. ఈ క్రింది గద్యమును జూడుడు.

నలుఁడు దమయంతితో "కృపాదృష్టి దానంబునకు బద్ధముష్టివి గాకుము. వదనంబు వికసించుంగాక! హృదయంబు ప్రసన్నంబు గావలయు. పుక్త్వభాగంబులు మందహాస లవంబులు కందళించుఁ గావుత!" ఈ విధముగా పొగునను.

ఒకప్పు డల్పసమాస ఘటితమగు చూర్ణకములఁ బ్రయోగించును. హంస దమయంతితో "పాణిద్వయంబు చేతం బల్లవితంబును, మందస్మితంబు చేతం గోరకితంబును, శరీర సౌకుమార్యంబు చేతం బుష్పితంబును, గుణ ధరంబు చేత ఫలితంబునునైన భవన్మూర్తి, కల్పపాదపంబునకు నృపతి నందనుండు నందనోద్యానం బయ్యెడుంగాక!"

ఒక్కొక్కప్పుడు దీర్ఘసమాస బహుళమై యుత్కలికాప్రాయము వహించును. చూడుడు.

"సమత్తుంగ మంగళ మృదుమృదంగ నినాదధ్వంగీ తరంగిత సంగంబై విబుధ వారాంగనా జనంబు నభోరంగఁబునఁ బ్రవర్తించె" విబుధాంగనలు వాద్యసమ్మేళనమున గానము చేయుచున్నట్లే యున్నదీ రచన.

శ్రీనాథుఁడిందు వృత్తగంధి గద్యములఁబ్రయోగించినట్లు గానరాదు. అర్వాచీన ప్రబంధ కవులు పెక్కురీ వృత్తగంధి గద్యరచన సాగించుట చూడవచ్చును.

సంభాషణ గద్యములనుగూడ శ్రీనాథుడు ప్రసన్నముగను, లలిత హాస్యముతోను నడిపించును. గుణనిధి కథయందు యజ్ఞదత్తుడు సోమిదేవిని మందలించుటలో నిది కానవచ్చును.

రసపోషణము

శ్రీనాథుఁడు కృత్యవతారికలో "నవరసభావానుబంధ బంధురంబుగా నొక్క ప్రబంధంబు నిర్మింపఁదలంతి" అని ప్రకాసిన వాక్యమున కనుగుణముగా నీప్రబంధమున రసములు వెల్లివిరిసినవి. భరతముఖ్యాదులు శాంతమును రసముగాఁ బేర్కొనలేదు. శాంతమును రసముగా నంగీకరించినను, మోదాంతమను నిట్టి శృంగార ప్రబంధములందయ్యది ప్రసక్తము గామిఁ దక్కిన రసములెట్లు పోషితములైనదియు నిటఁజూపుయత్నింతును.

1. శృంగార రసము:— కావ్యమంతటను శృంగార రసము ప్రసక్తమే కావున దీని నుదాహరింపఁబనిలేదు. ఐనను నీక్రింది పద్యమున శృంగార మెంత భావమనోహరముగాఁ జిత్రింపఁబడినదో పరిశీలింపుడు:

సీ॥ కలికి చూపులు రత్న కలికాకలాపంబు
(గుబ్బదన్నులు) హేమకుంభ వితతి
మెఱుఁగుఁజెక్కులు క్రొత్తమించు టద్దంబులు
పాణియుగ్మంబులు పల్లవములు
వెలది మందస్మితంబులు కమ్మఁబువ్వులు
పలుకులు వల్లకీ కలకలములు
పరిపాటిఁగోస్య బింబములు జుంటియ తేనె
తను కాంతియోల గందంపు బసపు

తే॥ గాఁగ సౌభాగ్య వివిధ మంగళ పదార్థ
వర్గములు గ్రంథ నడచు భావంబుదోచె
పౌర శాంతలు రాజకుమార దర్శ
నోత్సవంబున కేతెంచుచున్నయపుడు.

2. హాస్యము:— స్వయంవరానంతరమున నసూయాగ్రస్తులైన రాజకుమారులిట్లనుచుండిరట:

"అత్యుద్ధతుఁడు పతనహేతు" వనెడువారును, "అతిసర్వత్ర గర్హిత" మనెడువారును, "కామకస్య కుతోలజ్జా" యనెడువారును, "సంగమో విప్రయోగాంతః" అనెడువారును నైయుండిరట.

ఇందు యత్నకార్య విఘటితులైనవారి చేష్టితములు కడు స్వాభావికముగాఁ జిత్రితమగుటయేకాక భావమధురమైన హాస్యము పోషింపఁబడి యా రాజుల యశక్త దుర్జనత్వమ్మునకు నవ్వు వచ్చును.

3. కరుణరసము:— నలునిచేఁజిక్కిన హంస తన కుటుంబ స్థితిని గూర్చి నలునితోఁ జెప్పుకొను పల్కులు హృదయమును ద్రవింపఁజేయునవియై కరుణరసోపస్కారకములైయున్నవి. ఉదా. "తల్లి మదేక పుత్రిక....."

4. వీరము:— కృతిపతి వంశ మూలపురుషుఁడగు చిటిపెద్ద ప్రభుని విక్రమమును వర్ణించునెడ ప్రయుక్తమైన

మ॥ కుటిలారాతి పరూధినీ ధవ శిరః కుట్టాకధాటీ మహా
పటహధ్వాన విపాట్యమాన దళ దిగ్భాగుండు త్రైలోక్య సం
పుట పేటీ పరిపూర్ణ కీర్తిమయ కర్పూర ప్రకాండుండు శ్రీ
చిటిపెద్ద ప్రభుఁడొప్పె విక్రమపురీ సింహాసనాధ్యాసియై.

రచన యార్భటి మెరయుచు వీర త్వ మును ప్రదర్శించువదియై శ్రీనాథుని రచనాశిల్ప విన్యాస నైపుణిం జాటుచున్నది. ఇట్లే యితర రసములకును ఉదాహరణము కాదగిన పద్యము లెడనెడ గలవు.

అలంకార వివేచనము

కావ్యములందలంకార ప్రసక్తినిగూర్చి భిన్నాభిప్రాయములున్నవి. శరీరమునకు భూషణాదులవలె కావ్యశరీరమున కలంకారములు శోభా హేతువులని భామహుఁడు మొదట తెల్పెను. ఆనందవర్ధనుఁడు ధ్వని ప్రాధాన్యవాదియగుట ధ్వన్యుపస్కారులగు నలంకారములే యలంకారము లనెను. ఈ మతమునే పెక్కురు స్వీకరించిరి. అలంకార ప్రాధాన్యముగల కావ్యము ధమకావ్యమనియు లోపముల నలంకారములమాటునఁ గప్పిపుచ్చుటేయనియుఁ గొందఱి యభిప్రాయము. కావ్యముగాఁ జెప్పరాని యంశములు నలంకారములచే ధ్వనిగా గోచరింపఁ జేయునంతకే కాని ప్రసక్తి యని కొందఱి మతము. ఈ చర్చ యటుంచి యాంధ్రనైషధమున నీయలంకారములు ప్రసక్తమైన విధమును దిఙ్మాత్రముగా పరయుదము.

స్వభావోక్తిని అలంకారముగా భామహుఁడంగీకరింపలేదు. కాని ఇతరాలంకారికులు పెక్కురంగీకరించిరి. దానిని శ్రీనాథుఁడు భూషించిన విధమును గనుఁడు. ఉద్యానవనమున నలునిచేఁ బట్టువడిన హంస "విట్టు మేలాఁకుంచి కంచు గీసిన తెఱంగున నెలుంగించుచు నెగయనుంకించుచుఁ జుంచుపుటంబునం బాణిపల్లవంబులం గఱచుచుఁ జరణంబులు గిరిజొనుచు నఖంబుల నొత్తుచు నలదిక్కులుం జూచుచు నెద్దియుం జేయునది లేక తికాకు పడుచుండెనట. ఇందలి వర్ణనమెంతయు స్వాభావికమై ధ్వనుచు మనమ్ము కాట్టి యప్పటి హంసస్థితిని గనుఁట గట్టినదుచున్నది. కొందఱకు శారీరక శౌష్ఠవమే యద్వితీయాలంకారమైనట్లు లిందలి శబ్ద విన్యాస శిక్కిదో యలంకారమైయొప్పి రచనకు శోభను గూర్చినది.

ధ్వన్యుపస్కారకములగు నలంకారములే యలంకారములనిరా ఆనఁ దవర్ధనుఁడు నుడివినది! శ్రీనాథుఁడు ప్రయోగించిన పెక్కులంకారములు ధ్వన్యాత్మకములై రచన కుత్తమత్వమును జేకూర్చుచున్నవి. ఇందు కుదాహరణముగాఁ బూర్వప్రసక్తమైన నలదూత్య ఘట్టమునందలి "అధిక తరులైనఁగాని నిశాధిపతు"లను పద్యమును, బువ్వపు బంతి సందర్భమందలి "అరుదుగ నపుడొక్కొకయెడ..." ఇత్యాది పద్యములు పేర్కొనవచ్చును. వీని వివరణ మికఃపూర్వమే చేసియుంటిని. ఈక్రింది పద్యమును జూడుడు. దమయంతి యిందదూతియగు కంభళితో:

"స్వర్పతి చిత్తవృత్తి గలుషత్వము నొందునొ యన్నయంబు నా
కేర్పడలేదు విష్ణు దివిజేశ్వర దూతిక! సప్తతంతు భా
గార్పణ మాచరించి కరమాదరణంబున నేను రాజ కం
దర్పుఁడు నైషధాధిపుఁడుఁ దన్ను నుపాస్తి యొనర్పఁ జాలుటన్"

అనుదానిలోని "నేను- రాజకందర్పుఁడు నైషధుఁడు" ననుటచేతను "సప్తతంతు భాగార్పణ మాచరించి...తన్ను నుపాస్తి యొనర్పఁజాలుటన్" అనుటచే దమయంతి నలుని వివాహమై యాతని సహధర్మచారిణియై యజ్ఞదీక్షితురాలై హోమ దానాదికము లాచరించుచు నింద్రాది దేవతల నుపాస్తి యొనర్చుచున్నదానిఁగా భావించుకొనుటలో మధురోదాత్త భావన ధ్వనించుచున్నది. "తన్ను పాస్తి యొనర్పఁజాలుటన్" అనుటలో నింద్రుఁడు దమతో హవిర్భాగములఁ గొనవలసినవాఁడేకాని భోగములు గోరవలసినవాఁడుగాఁడనుట ధ్వనించుచున్నది. ఇట్లు శ్రీనాథుని రచన యలంకార మాత్రమేకాక ధ్వన్యాత్మకమై గ్రంథమునకుత్తమ కావ్యత్వము నాపాదించుచున్నది.

ఇతర రచనా విశేషములు

ఈ గ్రంథమందలి పద్యముల సంఖ్య 1857 లో 670 పద్యములు దేశీచ్ఛందములనఁదగు కంద, గీత, సీసములును, జాటువెలదులు నైయున్నవి. తక్కినవి మార్గచ్ఛందములగు వృత్తములు. అనఁగా సగమునకుఁ బైబడి మార్గచ్ఛందము గైకొనఁబడినది. రచనకూడ నధికతరాంశము తత్సమ పదభూయిష్ఠమై మార్గ పక్షికనే యనుసరించినది.

శ్రీనాథుని కాశీఖండాదీతర గ్రంథములఁ బరిశీలించిన దేశీ ఛందమునకే ప్రాముఖ్య మెసఁగినటులఁ గానఁబడును. వానియందు నైషధమున కంటె నెక్కువ దేశ్య శబ్దములు ప్రయుక్తమగుట కాననగును. నైషధము తక్కిన గ్రంథము లన్నిటికన్న మూలానుసరణమగుటచేతనో లేక శ్రీనాథుని పటోవిశేషమో (నైషధమును దన నిండు జవ్వనమున రచించినట్లు చెప్పికొన్నాడు) ఏది కారణమైనను నీగ్రంథ మెక్కువగా మార్గపక్షిలో నడచినది. అంతియేకాక నైషధమునఁ ప్రయుక్తమైనన్ని మూలానృత్తము లాతని యితర గ్రంథములందుఁ గానరావు. మూలానృత్తములలో సగ్ధర, మహాస్రగ్ధరలు మాత్రము గైకొనఁబడినవి. వాని మొత్తము సంఖ్య పదునేడు. వీనిలో నధిక భాగము వర్ణనాదులందుఁ ప్రయోగింపఁబడి యోజోగుణ ప్రధానములై శ్రీనాథుని భాషాపటిమను ప్రదర్శించుచున్నవి. ఆంధ్ర నైషధము, మూలము వలెనే వారికేళపాకమున నొప్పుచు విద్వదౌషధమ్మును ప్రధరిదికూడ తగియేయున్నది.

ఈ గ్రంథమున నేవో స్వల్పదోషము లున్నవనువారును లేకపోలేదు! ఇందలి సప్తమాశ్వాసమందలి "యజమాన ప్రమాణేత్యాది పద్యము అనుప్రాసవామనను, వనౌచిత్యమును బరిహరించితివని శ్రీనాథుఁడు చెప్పికొన్నదానికి విరుద్ధముగా నున్నదందురు. కాని శ్రౌతసంప్రదాయ విషయములు పేర్కొనవలసి వచ్చునపుడు వానిని గోవనము చేయక సమగ్రముగ నాతీఁగించుటయే శ్రీనాథుని పద్ధతి. అట్లు వివరింపక పోవుటయే దోషమని శ్రౌత సంప్రదాయజ్ఞులందురు. కావున నిది యనౌచిత్యముగా నెంచఁబనిలేదు.

ఇంక నొక్కటి నలదూత్య ఘట్టమందలిది- నలుఁడు దన దూత కృత్యము భగ్నమైనందులకుఁ జింతించుచు "ఆదిఁ బరోపకారపరులై చరియించినయట్టి యాంజనేయాదులఁబోలనైతి" నని వ్రాయుట. నైషధ గాథ రామాయణముకంటెఁ బూర్వమునకుఁ జెందినదికదా! అట్లగుట నాంజనేయ .పసక్తి నలుడు చేయుట యెట్లు పొసఁగునందురు. ఆంజనేయుఁడు నలునకుఁ దయవాతిజాడేయైనను నైషధ రచనాకాలమునకీ రెండు గాథలును జరిగియేయుండుటచేఁ బ్రకరణానుకూలముగా స్వామికార్య నిర్వహణమున నాదర్శపురుషునిగా నాంజనేయుని ప్రసక్తి కొనిరాఁబడినదే కాని యదియొక దోషముగా భావింపఁబనిలేదు.

కావునకే శ్రీనాథుఁడును దానిని పరిహరింపక తెలిగించినాఁడు. కాకున్న సకలశాస్త్రపారంగతుఁడగు శ్రీనాథునకీయంశము పట్టకుండునే?

నైషధమున గోచరించు శ్రీనాథుని యభివ్యక్తి

శ్రీనాథుని మతాభినివేశము:— శ్రీనాథుఁడు శివభక్తుఁడు. అందులకాతని శివపారమ్య బోధకములగు గ్రంథములే తార్కాణము. కాని పాల్కురికి సోమనాథాదులవలె నీతఁడు శైవము ముదిరి వెఱ్ఱి తలకెక్కిన వాఁడు మాత్రము కాదు. శివునితోఁబాటు విష్ణువునుగూడ నర్చించిన శివాద్వైతి యాతఁడు. అందులకు నిదర్శనముగా నీగ్రంథమందలి నలుని విష్ణుదేవుని స్తుతియు, ఇంద్రుఁడు నాగదునితో జనార్దనుని మహిమనుగూర్చి పల్కిన మాటలును నిదర్శనము.

తే॥ సాక్షిమాత్రంబుగాఁ గర స్థలమునందు
నెపుడు వజ్రాయుధంబు వహింతుఁగాని
యతని యాజ్ఞయు చాలు సంయమివరేణ్య
త్రిదశలోకాధి రాజ్యంబుఁ దిరమనేయ.

కవి వైష్ణవద్వేషియైనచో నట్లు వ్రాయలేదనుట నిర్వివాదము.

శ్రీనాథుఁడుదారగంభీర శీలుఁడు. ఈ క్రింది పద్యమిం గనుఁడు:

"నైషధుఁడంతరంగమున నవ్వుచునుండు విరోధులాడు దు
ర్భాషణముల్ వినిన్ వినవిధంగి, నదట్టిద, విద్వినమ్రపా
దోషగుణాధిశోషణ మదోషతఁ దెల్పుచునుండుఁగానఁ ద
ద్దూషణ మెప్డు విన్నఁ బరితోషముఁబొందు మనీషి యాత్మలోన్".

ఈ పద్యమున శ్రీనాథుని వ్యక్తి మనకుఁ గొంత గోచరించును. శ్రీనాథుఁడు తిరస్కారముల నెట్లు పరిగణింపక తన యుదాత్తతను వెల్లడించుచువచ్చెనో ఱుందు గోచరించును. దీనికనుగుణముగా భీమేశ్వర పురాణమునఁ గుకవి నిందాదికమందలి

"నికటమునను నుండి శ్రుతిపుట నిష్ఠురముగ
నడరి కాకులు బిట్టు పెద్దఱచి నవ్వు
డుడిగి రాయంచ యూరకయుంట లెస్స
పైపరాకున్న నెంచేనిఁ జనుట యొప్పు".

అనిన పల్కులు శ్రీనాథుని గంభీర స్వభావమునకు నిదర్శనములు.

ఇట్లుదార గంభీర లక్షణంబుల హీనమన్నగ కల్పుండై కల్పాంత స్థాయులగు రస స్రవంతుల వెలార్చి యాంధ్రావనిఁ బవిత్రమొనర్చి యుగపురుషుఁడై వన్న శ్రీనాథుని యమరవాణి మవల నత్తేజితులఁ జేయుఁగాక!

(ఇంకా వుంది)

దేశపురోభివృద్ధి కృషిలో గ్రామ పంచాయతీల పాత్ర

గ్రామ పంచాయతీలకు పేరుగా ఆర్థిక సహాయంక్రింద రాష్ట్ర ప్రణాళికలలోనూ, కేంద్ర ప్రణాళికలలోనూ 38 కోట్ల రూపాయలు కేటాయించారనీ, సమాజ వికాస బ్లాకులలో అనేక కార్యక్రమాల నిర్వహణకు పంచాయతీలు వినియోగించే ఱుతర నిధులుగాక పై మొత్తం కేటాయించడం జరిగినదనీ ప్రణాళికా రచనా సంఘం సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ సైనిటాల్‌లో ఎ. ఐ. సి. సి. శిక్షణ శిబిరానికి నేడు ప్రారంభోత్సవం జరుపుతూ వెల్లడించారు.

సుమారు 5వన్నర లక్షల గ్రామాలలో తృతీయ ప్రణాళికను సమర్థవంతంగా అమలుపరిచే దృష్టితో పంచాయతీ రాజ్యనిర్వహణకు రచనా సంఘం అత్యంత ప్రాముఖ్యం యిచ్చినదనీ, ఏ ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా ఱున్ని పథకాలను అమలు జరపలేదనీ కూడా శ్రీ శ్రీమన్నారాయణ్ చెప్పారు.

పంచాయతీ రాజ్య సంస్కరణలు యింకా చిరతపాయంలో నే వున్నాయనీ, శ్రేయోభిలాషులు, దానిని జాగ్రత్తగా కాపాడాలనీ, కొన్ని సమస్యలు దూరదృష్టితోనూ, వివేకంతోనూ పరిష్కరింపబడాలని ఈ విప్లవాత్మక సంస్కరణ పమ్మకాగలదనీ చెప్పారు. గ్రామ పంచాయతీలు, పంచాయతీ సమితులు ఆధిక శ్రద్ధతో పనిచేయుట అవసరమనీ లేకపోతే కాలం గడిచిన కొద్దీ పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల అత్యధిక ప్రాబల్యంవల్ల గ్రామ పంచాయతీలు నశించిపోగలవనీ, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులవారికి పథకాలు ఏర్పాటు చేయాలని కొన్ని రాష్ట్రాలు ప్రదర్శించిన వైఖరికి ప్రణాళికా రచనా సంఘం నుముఖంగా లేదనీ, ఆ స్థానిక సంస్థలకు ప్రజలు గౌరవ హోదాలలో సేవచేయాలనీ, లేకపోతే ఆర్థిక భారంవల్ల వైషమ్యాల ఫలితంగా ఆ సంస్థలు త్వరలోత పనే నమై పోతాయనీ, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకురావడమైనదనీ కూడా శ్రీ శ్రీమన్నారాయణ్ చెప్పారు.

పంచాయతీ రాజ్య సంస్కరణలు యింకా చిరతపాయంలో నే వున్నాయనీ, శ్రేయోభిలాషులు, దానిని జాగ్రత్తగా కాపాడాలనీ, కొన్ని సమస్యలు దూరదృష్టితోనూ, వివేకంతోనూ పరిష్కరింపబడాలని ఈ విప్లవాత్మక సంస్కరణ పమ్మకాగలదనీ చెప్పారు. గ్రామ పంచాయతీలు, పంచాయతీ సమితులు ఆధిక శ్రద్ధతో పనిచేయుట అవసరమనీ లేకపోతే కాలం గడిచిన కొద్దీ పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల అత్యధిక ప్రాబల్యంవల్ల గ్రామ పంచాయతీలు నశించిపోగలవనీ, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులవారికి పథకాలు ఏర్పాటు చేయాలని కొన్ని రాష్ట్రాలు ప్రదర్శించిన వైఖరికి ప్రణాళికా రచనా సంఘం సుముఖంగా లేదనీ, ఆ స్థానిక సంస్థలకు ప్రజలు గౌరవ హోదాలలో సేవచేయాలనీ, లేకపోతే ఆర్థిక భారంవల్ల వైషమ్యాల ఫలితంగా ఆ సంస్థలు త్వరలోత పనే నమై పోతాయనీ, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకురావడమైనదనీ కూడా శ్రీ శ్రీమన్నారాయణ్ చెప్పారు.

పంచాయతీ రాజ్య సంస్కరణలు యింకా చిరతపాయంలో నే వున్నాయనీ, శ్రేయోభిలాషులు, దానిని జాగ్రత్తగా కాపాడాలనీ, కొన్ని సమస్యలు దూరదృష్టితోనూ, వివేకంతోనూ పరిష్కరింపబడాలని ఈ విప్లవాత్మక సంస్కరణ పమ్మకాగలదనీ చెప్పారు. గ్రామ పంచాయతీలు, పంచాయతీ సమితులు ఆధిక శ్రద్ధతో పనిచేయుట అవసరమనీ లేకపోతే కాలం గడిచిన కొద్దీ పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల అత్యధిక ప్రాబల్యంవల్ల గ్రామ పంచాయతీలు నశించిపోగలవనీ, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులవారికి పథకాలు ఏర్పాటు చేయాలని కొన్ని రాష్ట్రాలు ప్రదర్శించిన వైఖరికి ప్రణాళికా రచనా సంఘం సుముఖంగా లేదనీ, ఆ స్థానిక సంస్థలకు ప్రజలు గౌరవ హోదాలలో సేవచేయాలనీ, లేకపోతే ఆర్థిక భారంవల్ల వైషమ్యాల ఫలితంగా ఆ సంస్థలు త్వరలోత పనే నమై పోతాయనీ, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకురావడమైనదనీ కూడా శ్రీ శ్రీమన్నారాయణ్ చెప్పారు.

పంచాయతీలు స్థానిక వ్యవహారాలు పారిశ్రామిక కార్యక్రమాలను యాపాందించేటట్లుగు అర్థికంగా వెనకబడిన వర్గాల అర్థిక సామాజిక పురోభివృద్ధిని దృష్టిలో పెట్టుకోవాలనీ, భూములులేని వ్యవసాయ కూలీలు, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, చిన్న రైతులు, వృత్తి పేదల్ల ప్రయోజనాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలనీ అన్నారు. వారికి తగు రక్షణలు కూడా కల్పించాలన్నారు. పంచాయతీలకు ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగేట్లు చూడాలనీ దేశంలోని వివిధ రాజకీయ

రెండు హృదయాలు

(4 వ పేజీ తరువాయి)

సరోజకు యిప్పుడు అనుమానం తొలిగిపోయింది. మనసులో చెప్పకుండా సంతోషం త్రవ్వుకోవస్తున్నది. ఇంతలోనే మళ్లీ ఆట మొదలైంది. పద్మ వెళ్లిపోయింది.

మళ్లీ సరోజ మోహన్‌లు యిద్దరు మౌనంగా కుర్చున్నారు.

"ఏమండీ సరోజగారు మీరు ఎవరో నాకు తెలియదు. హఠాత్తుగా సినిమాకు బయలుదేరాను. టికెట్ దొరకదని నిరాశతో వెనక్కుపోతూన్నాను. యింతలో మీరు ఆగమన్నారు. కాసేపానికి మీరు "మన్ని స్తారని" నమ్ముతున్నాను" అన్నాడు మోహన్.

"క్షమించవలసింది నన్నుగాని" మిమ్మల్ని కాదు. మీ మనసును గుర్తించక చాలా అనుమానపడ్డాను. దైవం ఎంత గమ్మత్తుగా మనుష్యుల్ని కలుపుతుంది. నేడు నా జీవితానికి ఒక నుదినం" అంది సరోజ.

ఈ విధంగా సరోజ మోహన్‌ల స్నేహం బాగా దృఢమైంది.

ఒకనాడు హఠాత్తుగా మోహన్‌కు టెలిగ్రాం వచ్చింది. తండ్రికి నిజంగా సీరియస్‌గా ఉందని అర్జంటుగా రమ్మన్నాడు. కాని పోయిన కాలుగుర్లు జలో తిరిగి వొచ్చాడు. ఆరాజే సరోజకు అనుపడటం, ఆమెతో మాట్లాడక పోవటం జరిగింది.

మరుసటిరోజు పద్మ రాసే వచ్చింది.

"రా పద్మ! అంటూ స్వాగతం చెప్పాడు. అప్పుడే కాఫీను స్టౌమీద పెట్టాడు. కాఫీ ఎప్పుడు తొందరగా అవుతుందా అని చూస్తున్నట్లుగా కూర్చున్నాడు.

"భావాలు ఎంత తొందరగా మనసుకు వస్తాయో, అంత తొందరగా పోటిదగ్గరకు కాఫీ రాదు మోహన్ రావుగారూ! శాస్త్ర క్రమ, పద్ధతి. సైము అవసరము. మీరు కూర్చోండి నేను తీసికొస్తానూ"అంటూ రెండు కప్పుల్లో కాఫీ పోసుకొని జల్లుమీద పెట్టింది పద్మ.

"ఛా! ఏమి తీవితాలు. ఇంటిదగ్గర మా అమ్మ నేను లేవకముందే కాఫీ తయారుచేసి, నన్ను లేపేది. కాలేజ కుని రెండు మూడుసార్లు తయారు చేసేది. యిక్కడ, ఒక్కసారి త్రాగటానికి ఉదయం 8 గంటలు అవుతున్నది. ఛీ! నాకు బలే చిరాకుగా అనిపిస్తున్నది. ఒకప్పుడు నాకు అనిపిస్తుంది "మా అమ్మ ఋణము జన్మ జన్మాలకు తీర్చలేనని" ప్రపంచంలో భార్యలు గాని ఎవరు కాని ఎక్కడైనా దొరుకుతారు కాని తల్లిదండ్రులు దొరికే దేశం ఎక్కడైనా ఉందా? ఈ మధ్య కాన్పుగారు ఉత్తరం వ్రాశాడు. అమ్మ పరిగా అన్నం తినటంలేదని ఆమెకు మాటి మాటికి కలలో అగపడుతున్నానని మా నాన్నకు చెబుతుంది." ఆ! అన్నట్లు మరచాను! మొన్న ఏమిటి? ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయావ్.

ఏమిటేమిటి? అంది పద్మా.

"నాన్న నాకు ఒక సంబంధం ఖాయం చేశాడట. దాన్ని ఒప్పుకోమని బలవంతంచేస్తూ, సీరియస్‌గా ఉందని నాకు దొంగ టెలిగ్రాం యిచ్చాడు.

"మరి యిప్పుడు చేసుకోదలచుకోలేదా? తల్లిదండ్రులను వెక రిస్తావా? అంత ధైర్యం నీలోఉందా" అంటూ రిపకిస్తున్నది పద్మ.

"నాకు మా నాన్నకు అక్కడే తగాదావచ్చింది. ఎక్కడా తండ్రితో తగాదా రాదు కాని పెండ్లిదగ్గర, కట్నందగ్గరే విరోధం తెచ్చుకోవాల్సి వస్తుంది. చాలసేపు వాదం పెట్టుకున్నాక, ఆయనకు నచ్చిన పిల్ల ఎవరో ఫొటో పంపించమని చెప్పికున్నాను, నా యిష్టంఉంటే చేసుకుంటాను లేకపోతే లేదు. యిది నా స్వవిషయం" అంటూ చెప్పివొచ్చాను. ఇంకా అక్కడ ఉండలేక చెదరిన మనసుతో నిన్నవచ్చి పడ్డాను.

"అన్నట్లు మీ సరోజ ఎక్కడ".

"మా సరోజా? యింకా ఆమెను అడుగుతున్నావా? అవమానపరచి?" అవమానపరచావా? లేదే? ఏమిటి పద్మా యీ మాటలు, లేదూ? మొన్న రిక్షా తీసికొని నీ వెంబడించి నిన్ను పల్కరించినా నవ్వు మాట్లాడలేదటగా. అప్పటినుండీ దానికి మనసు మనసులోలేదు. ఏదో విచారిస్తూ ప్రొద్దున్న నేను నిన్నపోతే యీ సంగతంతా చెప్పింది. తుదకు కంటికి నీరుకూడా పెట్టుకుంది. మోహన్ రావ్ ఏమిటి? నాకేమి అర్థం కావటంలేదే? అంది పద్మ జాలిపుట్టేటట్లుగా.

"ఓహో! ఆదా! పద్మా ఏం చెప్పను! నిన్న రాత్రి మా నాన్నతో తగాదా పెట్టుకొని అదే మూడ్‌లో బండెక్కాను. నామనసు బాగలేక అట్లా ఉన్నానే కాని నాకేమిటి సరోజమీద కోపమేమిటి? పద్మా నువ్వు నా తరఫున ఆమెకు యిప్పుడే క్షమాపణ చెప్పాలి. లేకపోతే నా మనసు యింకా బెదరిపోతుంది" అంటూ జాలిగా ప్రాధేయపడ్డాడు మోహన్ రావు.

"నాకొద్దు బాబూ! మధ్యవర్తినే నేమిటి? రాయబారినా! అయి లేమాతం ఒక్క సహాయంచేసి పెట్టగలను. రేపు పిక్‌నిక్‌కు ఊరిబయట తోటలోకి చాలా మంది వెళ్తున్నాం. సరోజ కూడా ఒప్పుకుంది. దానికి నువ్వు కూడా వస్తే అక్కడ నీకు అవకాశం ఏర్పడుతుంది. ఏమంటావ్ సరేనా? మరి యిక నేను వెళ్లోస్తా. రేపు ప్రొద్దున్న కారువస్తుంది. రెడీగా ఉండు. బై బై అంటూ పద్మ సంతో షంతో వెళ్లిపోయింది.

మోహన్ రావ్ ఆలోచనలో పడ్డాడు. సరోజ నాకోసంమధనపడుతున్నదా? చింతతో అన్నం కూడా మానేసిందా? సరోజ ముఖం పాలిపోయిందా ఓహ్! ఎందుకు నా హృదయం వ్యాధీపనంలో ఉండటం లేదు? నా మనసులో ఏమిటీ అగ్ని ప్రజ్వలిన్నట్లుగా ఒళ్లు అంతా కాగుతున్నదే? హృదయాల్ని రెండు ముక్కలుగా కోసినట్లుగా ఉండేమిటి? ఏమిటో? నాకర్థం కావటంలేదు. నాకు తెలియకుండా భావాలు నన్ను ఎందుకు అనూంతంగా తీసికోపోతున్నాయి. సరోజలోని కడి నిట్టార్పుల మాదిరిగా నాలో వెచ్చటి గాలులు బయటకు వస్తున్నాయే. ఇందాకటి నుండి లేనిది ఏమిటి యిప్పుడే నన్ను ఆవరిస్తున్నాయి. పద్మ నాలో జ్వాల రగిల్చి వెళ్లిపోయింది-

"సరోజా అని బిగ్గరగా అరుస్తూ, "సరూ యిక భరించలేను- నన్ను క్షమించు నన్ను మన్నించు" అటూ బల్లమీద ఒరిగాడు మోహన్ రావు-

తెల్లవారింది- మోహన్ డీరెఅయి వాడు- కారు రానే వచ్చింది- అందరూ ఊరిబయట తోటలో మకాం- ఎవరికివారు మాట్లాడుకుంటూ సంచారం చేస్తున్నారు- చీట్ల పేకలమీద కొందర, కొందరు రేడియో దగ్గర, కొందను నూతిదగ్గర స్నానాలు చేస్తున్నారు-

సరోజ యింది అంతా పట్టించుకోనట్లుగా ఒంటరిగా మామిడిచెట్లను చూస్తూ బండమీద కూర్చుని ఉంది-

మోహన్ నటనచేస్తూ బయటకు వ్రేమ రానియకుండా, "నమస్కారం సరోజాదేవిగారూ" అంటూ పల్కరించాడు- క్షమించాలి మీ ఏకాంతమును భంగం చేసినందుకు" అంటూ నవ్వుతూ మాట్లాడుతున్నాడు- తన్ను పరీక్ష చేస్తున్నాడు- అని సరోజ గ్రహించి ప్రతి నమస్కారంచేసింది- కాని కండ్లలో ఆ నీరు చెప్పకుండానే బయటకు వస్తూనే ఉన్నయి. బహుశా పద్మ మోహన్ పెండ్లి విషయం చెప్పించేమో యింటికి పోయి "మీకాక విషయం చెప్పాలని అనుకుంటున్నాను- నా పెండ్లి నిశ్చయమైంది- మీరు తప్పుగా రాశాలి- ఆ! అన్నట్లు మరచాను- నాకు కాబోయే భార్యామణి" ఫొటోను చూస్తారా? అంటూ జేబులోంచి తాను స్వంతంగా తీర్చిదిద్దిన పెండ్లి కేసుమీద ఊహించి వ్రాసిన "సరోజ" ఫొటోను అందించాడు-

సరోజ ముఖంలో మార్పులు కల్గినయి. ఇందాకటినుండి వస్తూవున్న కన్నీటి బిందువులు, కన్నీటి జల్లుగా చల్లగా మారినయి. పాపం "సరోజ" యిది "నిజమా?" అని యింకా సందేహంలోపడి విచారిస్తున్నది. "మాట్లాడవేమిటి? సరూ" అంటూ మోహన్ సాహసంగా చేతులను బలవంతంగా గ్రహించాడు. ఇంకా ఆ క్రుక్కణాలు రాల్పుతున్నావా? చూడు ఆ కాటుక కండ్లలోనుండి నీరు వస్తూఉంటే నా హృదయములో అగ్నిమీద నెయ్యి పోసినట్లుగాఉంది. ఆ కాటుక తొలగిపోతుందేమో? యింకా అనుమానమేనా ఇదిగో కవరు మా నాన్నకు నీ ఫొటోను పంపుతూ నా క్షేమ దృష్ట్యా యీ వివాహాన్ని ఒప్పుకోమని వ్రాశాను ఒప్పుకున్నా, లేకపోయినా ఒక్కసారి గ్రహించిన ఈ చేతులు మళ్ళీ ఇంకొకరిని గ్రహించవు. నన్ను నమ్ము అంటూ మోహన్ జాలిగా చూస్తున్నాడు.

చెట్టుమీదనున్న కోయిల ఎప్పుడు గ్రహించిందో స్వరాన్ని కల్పుతూ పాడటం నూతన దంపతులకు శుభ సూచకంగా కనపడింది.

ఆగస్టు మాసంలో

(4 వ పేజీ తరువాయి)

ఇలియట్ ఫార్సన్ ఈ బృందాన్ని కండక్టు చేస్తున్నారు.

మద్రాసులో వారు మద్రాసు మ్యూజికల్ అసోసియోషన్ అలిథులుగా ఉంటారు. మ్యూజికల్ అసోసియేషను అధికారులతో సంప్రదించి ముందు ఏర్పాట్లు చేయడానికి శ్రీ వెట్‌స్టర్ ప్రస్తుతం మద్రాసులో ఉన్నారు.

ఆసియాలో పర్యటించాలని గత లెండేళ్ళుగా యోచిస్తున్నారు. గాయకుడుగా కూడా అబ్బాందంలో పాల్గొంటున్న శ్రీ వెట్‌స్టర్ ఆ పర్యటనకు మేనేజరుగా పనిచేస్తున్నారు ఆయన హార్వర్డు యూనివర్సిటీ ఫి జి క్సు గ్రాడ్యుయేటు.

క్లాసికల్ సంగీత గాయకులుగా ప్రఖ్యాతి గాంచిన ఆ గ్లీ క్లబ్‌ను అట్లాంటిక్ మహాసభ సముద్రం అద్దరినీ ఇద్దరివీ కూడా ఎంతో మంది శ్లాఘిస్తుంటారు. "అమెరికాలో అదుతమైన బృందగాయకుల్లో వీరినికూడా ఇంచుమించు సమాసంగా లెక్కవేయవచ్చు" నని న్యూయార్కు టైమ్సు పత్రిక వ్రాసింది.

మావద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము సీతాకళ్యాణము (బాలకాండ) (డెమ్మిసైజు 137 పేజీలు) } రూ. 8 మాత్రమే

(2) గోవిందరామాయణము సీతావియోగము (ఉత్తరకాండ) (డెమ్మిసైజు 129 పేజీలు) } రూ. 8 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమేనీ హాంగర్సు - నవల (తెలుగు అనువాదము) డెమ్మిసైజు 311 పేజీలు (పోస్టేజి వేరే) } రూ. 2-00

చైతన్యవంతమైన మహాయుగంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం

